ప్రజాశక్తి

శుక్రవారం మే 10 2024 12 పేజీలు

శ్రీకాకుళం

జెవివి పీపుల్స్ మేనిఫెస్టో విడుదల

(12లో)

విజయమా? పరాజయమా?

ఇచ్ఛాపురం నియోజకవర్గంపై వైసిపి అధిష్టానం తొలి నుంచీ ప్రత్యేక దృష్టిసారించింది. టిడిపికి కంచుకోటగా ఉన్న స్థానాన్ని ఈసారి ఎలాగైనా కైవసం చేసుకోవాలని రకరకాల ప్రయత్నాలు సాగిస్తూ వస్తోంది. అందులో భాగంగా పార్టీ సమన్వయకర్తగా ఉన్న పిరియా సాయిరాజ్‌ను పక్కన పెట్టి, ఆయన సతీమణి విజయకు టికెట్ కేటాయించింది. మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్న నియోజకవర్గంలో మహిళా అభ్యర్థిని నిలబెట్టడం ద్వారా విజయం దక్కించుకోవాలని చూస్తోంది. సాయిరాజ్ కుటుంబాన్ని వ్యతిరేకిస్తున్న నాయకులతో కొంతవరకు అసమ్మతిని సద్దుమణిగేలా చేసింది. అధిష్టానం ఒకవైపు గెలుపు వ్యూహాలు రచిస్తుంటే, సాయిరాజ్ కుటుంబం వాటికి గాలి తీసేసే ప్రయత్నాలు సాగిస్తూ చేజేతులా ఓటమి కొని తెచ్చుకునేలా వ్యవహరిస్తున్నారని పార్టీ శ్రేణులు మండిపడుతున్నాయి.

- ఇచ్ఛాపురంలో వైసిపిని వీడని అసంతృప్త సెగలు
- ముఖ్య నాయకులతో సాయిరాజ్‌కు పొసగని వైనం
- అయిష్టంగానే ప్రచారంలో పాల్గొంటున్న అసమ్మతి నాయకులు
- పిరియా విజయ గెలుపుపై నెలకొన్న సందేహాలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

ఇచ్ఛాపురం నియోజకవర్గం నుంచి వైసిపి టికెట్‌ను ఈసారి చాలామంది ఆశించారు. పార్టీ అధిష్టానం కూడా ఈసారి అభ్యర్థిని మార్చనున్నట్లు సంకేతాలూ ఇచ్చింది. నియోజకవర్గంలో కళింగ సామాజిక తరగతికి చెందిన పిరియా విజయకు జెడ్‌పి చైర్‌పర్సన్ పదవి కట్టబెట్టింది. యాదవ సామాజిక తరగతికి చెందిన నర్తు రామారావుకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చింది. నియోజకవర్గంలో ప్రధానంగా ఉన్న రెడ్డి సామాజిక తరగతికి ఈసారి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని నిర్ణయించింది. అందులో భాగంగా ఇచ్ఛాపురం మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి పేరు ప్రధానంగా వినిపించింది. నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు ఆమెకు టికెట్ ఇవ్వొద్దంటూ అధిష్టానానికి ఫిర్యాదు చేసినట్లు అప్పట్లోనే వార్తలు వచ్చాయి. సాయిరాజే వెనకుండి ఈ కథ నడిపించారని చైర్‌పర్సన్ అనుయాయులు తీవ్ర ఆరోపణలు చేశారు. దీంతో ఆ సామాజిక తరగతిలో తీవ్ర ఆగ్రహం నెలకొంది.

సాయిరాజ్ వైఖరితో కేడర్ దూరం

స్కిల్ డెవలప్‌మెంట్ (మిగతా...4లో)

మాట్లాడుతున్న ఎన్నికల పరిశీలకులు శేఖర్ విద్యార్థి

పోలింగ్‌కి 48 గంటల ముందు కీలకం

ఎన్నికల పరిశీలకులు శేఖర్ విద్యార్థి

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ఎన్నికల సంఘం జారీ చేసిన నిబంధనలు, ప్రవర్తనా నియమావళిని అనుసరించి పోలింగ్ రోజు ముందు 48 గంటల నిశ్శబ్ద కాలం (సైలెన్స్ పీరియడ్) అత్యంత కీలకమని జిల్లా ఎన్నికల పరిశీలకులు శేఖర్ విద్యార్థి అన్నారు. ఈ సమయంలో అధికారులు మరింత జాగ్రత్తగా, బాధ్యతతో తమ విధులను నిర్వహించాలని సూచించారు. పోలింగ్‌కు 72 గంటలు, 48 గంటల ముందు తప్పక పాటించాల్సిన నిబంధనలను వివరిస్తూ నోడల్ అధికారులు, ఆబ్కారీ, వాణిజ్య పన్నులు, ఆదాయ పన్ను అధికారులు, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి బృందాలు, వ్యయ నియంత్రణ అధికారులతో కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో (మిగతా...2లో)

ఎన్నికలకు ముందస్తు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - శ్రీకాకుళం

సాధారణ ఎన్నికల నిర్వహణకు సర్వ సన్నద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ తెలిపారు. ఈనెల 13న సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు 72 గంటల ముందు చేయాల్సిన ఏర్పాట్లు, బందోబస్తు విస్తరణ ప్రణాళిక అమలు అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్‌పిలతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ హాల్ నుంచి ఎస్‌పి జి.ఆర్ రాధికతో కలిసి కలెక్టర్ మాట్లాడారు. శాంతిభద్రతల నిర్వహణ, బందోబస్తు ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక వసతులు, పోలింగ్ సిబ్బంది వివరాలు, వెబ్‌కాస్టింగ్, ఎలక్టోల్ రోల్, (మిగతా...4లో)

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, ఎస్‌పి తదితరులు

పొరపాట్లకు తావివ్వద్దు

- ఎన్నికల నిర్వహణలో పిఒలు, ఎపిఒలు కీలకం
- జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలానీ సమూన్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ఎన్నికల నిర్వహణలో పిఒలు, ఎపిఒలు కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ అన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఎన్నికల విధులు సజావుగా నిర్వహించాలని ఆర్‌ఒలను ఆదేశించారు. కలెక్టర్ ఛాంబరు నుంచి రిటర్నింగ్ అధికారులతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఒలు, ఎపిఒలు చేపడుతున్న పనులపై ఆర్‌ఒలు ప్రత్యేక దృష్టిసారించి (మిగతా...4లో)

మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలానీ సమూన్

ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ

ఎస్‌పి జి.ఆర్ రాధిక

ప్రజాశక్తి - శ్రీకాకుళం

ఈనెల 13న నిర్వహించే సార్వత్రిక ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సజావుగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో (మిగతా...4లో)

12, 13న మద్యం దుకాణాలు బంద్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈనెల 12, 13 తేదీల్లో జిల్లావ్యాప్తంగా మద్యం విక్రయాలను నిలిపివేస్తున్నట్లు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి బి.సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ మద్యం దుకాణాలు, బార్లు, కల్లు దుకాణాలు, మిలటరీ క్యాంటీన్లను మూసివేస్తున్నట్లు పేర్కొన్నారు. రణస్థలంలోని బీర్ల తయారీ పరిశ్రమను ఈనెల 11న ఆరు గంటలకు తాళం వేసి సీజ్ చేస్తున్నట్లు తెలిపారు. ఓటర్లు మద్యం తాగకుండా, విచక్షణతో ఓటు వేసేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఎక్కడైనా మద్యం నిల్వలు అనధికారికంగా కలిగి ఉన్నా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రకటనలకు అనుమతి తప్పనిసరి

ప్రజాశక్తి - శ్రీకాకుళం

ఈనెల 12, 13 తేదీల్లో పత్రికల్లో ఆయా రాజకీయ పార్టీల అభ్యర్థులు జారీ చేసే ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలానీ సమూన్ తెలిపారు. ఇందుకుగానూ కలెక్టరేట్‌లోని కంట్రోల్‌రూమ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ మోనటరింగ్ కమిటీ (ఎంసిఎంసి) ప్రకటన జారీ చేసే తేదీకి కనీసం రెండు రోజులు ముందుగా దరఖాస్తు చేసి ముందస్తు ధ్రువీకరణ పత్రాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని చెప్పారు. ఈ విషయాన్ని అన్ని పత్రికల యాజమాన్యాలు, ఆయా రాజకీయ పార్టీలు, పోటీ చేసే అభ్యర్థులు గుర్తించాలన్నారు. ఎంసిఎంసి ధ్రువీకరణ, ముందస్తు అనుమతి లేకుండా (మిగతా...2లో)

మొదటిపేజీ తరువాయి

48 గంటల ముందు కీలకం

గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలానీ సమూన్ అధ్యక్షతన ఎన్నికల వ్యయ పరిశీలకులు, పోలీస్ అబ్జర్వర్లతో కలిసి ఆయన మాట్లాడారు. ప్రజలు స్వేచ్ఛగా, ప్రశాంతంగా ఓటు వేసుకునే పరిస్థితులు కల్పించాలని చెప్పారు.

సభలు, సమావేశాలు నిషేధం

పోలింగ్ ముందు 48 గంటల నుంచి ఎన్నిక ముగిసే వరకు ఎటువంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించడం నిషేధమని స్పష్టం చేశారు. ఐదుగురికి మించి ఒకేచోట గుమిగూడరాదన్నారు. ప్రచార సమయం ముగిసిన వెంటనే ఇతర నియోజకవర్గాల వారు వెళ్లిపోవాల్సి ఉంటుందన్నారు. కళ్యాణ మండపాలు, మ్యారేజ్ హాళ్లు, కమ్యూనిటీ హాళ్లు, లాడ్జీలు, అతిథిగృహాల్లో ఇతర నియోజకవర్గ ప్రాంతాల వారిని గుర్తించి పంపించాలని అధికారులను ఆదేశించారు. ప్రచార ఖర్చుల పర్యవేక్షణలో భాగంగా అభ్యర్థుల ఖర్చు రిజిస్టర్ల చివరి దశ తనిఖీ పూర్తి చేయాలన్నారు.

ప్రత్యేక నిఘా పెట్టాలి

జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలానీ సమూన్ మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా సరిహద్దు చెక్‌పోస్టులను మరింత పటిష్టం చేయాలని చెప్పారు. ఇతర నియోజకవర్గ వాహనాలు ప్రవేశించకుండా డబ్బు, మద్యం, కానుకలు వంటివి రవాణా కాకుండా ముమ్మర తనిఖీలు చేయాలన్నారు. రూ.50 వేలకు పైగా నగదు, రూ.పది వేలకు పైగా విలువైన వస్తువుల రవాణాను గుర్తించి స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేయాలని బృందాలకు సూచించారు. ఓటర్లను డబ్బు, మద్యం, బహుమతులతో ప్రలోభపెట్టడం, ఓటర్లను పోలింగ్‌స్టేషన్లకు వాహనాల్లో తరలించడం నేరమన్నారు. అటువంటి సంఘటనలపై తహశీల్దార్లు, ఎంపిడిఒలు, పోలీస్ అధికారులు ప్రత్యేక నిఘా పెట్టాలని ఆదేశించారు. ఈనెల 11, 12 తేదీలలో రాత్రివేళల్లో ప్రత్యేక నిఘా పెట్టి సి-విజిల్, 1950 ద్వారా వచ్చే ఫిర్యాదులపై తక్షణమే పరిష్కరించాలన్నారు. పోలింగ్ స్టేషన్ల సమీప ప్రాంతాల్లో ఎటువంటి ప్రచారం చేయరాదని స్పష్టం చేశారు. ఓటు గోప్యత దృష్ట్యా మీడియా ఫొటోలు తీయరాదని కోరారు. సమావేశంలో పోలీస్ అబ్జర్వర్లు దిగంబర్ పి.ప్రధాన్, సత్యేంద్ర పటేల్, సాధారణ పరిశీలకులు సందీప్ కుమార్, వ్యయ పరిశీలకులు శరవణ కుమార్, కోమల్‌జిత్ మీనా, నవీన్‌కుమార్ సోనీ, ఎస్‌పి జి.ఆర్ రాధిక, ఎఎస్‌పి జి.ప్రేమకాజల్, అసిస్టెంట్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, డిఆర్ఒ గణపతిరావు, ఆయా నోడల్ అధికారులు పాల్గొన్నారు.

అనుమతి తప్పనిసరి

తమ పత్రికల్లో ఆయా రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ప్రకటనలు ప్రచురించరాదని కోరారు. అభ్యర్థుల వద్ద రాతపూర్వక అనుమతి తీసుకోకుండా ఇతరులెవరూ రాజకీయ ప్రకటనలు జారీ చేయరాదని తెలిపారు. ఎలక్ట్రానిక్ మీడియాలోనూ ఈ రెండు రోజుల్లో ఎలాంటి రాజకీయ ప్రకటనలు ప్రసారం చేయరాదని స్పష్టం చేశారు.

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the Judgement dated 25th September, 2018, of hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Intrest Foundation & Ors.Vs Union of India & Anr.)

Name and address of the Candidate : **ATCHANNAIDU KINJARAPU**

Name of Political Party : **TELUGU DESAM PARTY**

(Indepenent candidates should write "Independent" here)

Name of election : **APLA GENERAL ELECTIONS - 2024**

Name of Constituency : **03-TEKKALI ASSEMBLY CONSTITUENCY**

I, **ATCHANNAIDU KINJARAPU** (name of Candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents

S.No	Pending Criminal Cases			Details about cases of conviction for criminal	
	Name of Court	Case No. and status of Case	Section(s) of Acts concerned and brief decription of offence(s)	Name of court and date(s) of order(s)	Decription of offence(s) & punishment imposed
1	Hon'ble MPs/MLAs Special Court, Vijayawada.	Cr.No.34/2007, Charge sheet filed	U/s 143,188,447,186,506 r/w 149 of IPC, obstructed the police duties.	NIL	NIL
2	Charge Sheet not Filed	Cr.No.208/2019, Under Invistigation	U/s 353,506(2), 188 of IPC vilolation of rules and insulted the police image	NIL	NIL
3	Charge Sheet not Filed	Cr.No.517/2019, Under Invistigation	U/s 188, 341, 353, 506 of IPC.vilolation of rules and insulted the police image	NIL	NIL
4	Hon'ble Special Court of ACB, Vijayawada	Cr.No.04/RCO-CIU-ACB/2020, Charge sheet filed	U/s i). 13(1)(c), (d) r/w 13(2) - Prevention of Correption act,1988, ii). 13(1)(a) r/w 13(2) - prevention of correption act (Amendement), 2018, iii). 409, 420, 120-B of IPC miss use of Government funds	NIL	NIL
5	Charge Sheet not Filed	Cr.No.01/2021, Under Invistigation	U/s 307, 326, 427, 503, 506, 323, 120-B r/w 34 of IPC and Section 03 of PDPPA act, create law and order problem by opposition party followers	NIL	NIL
6	The court of The Judicial Magistrate of First class, Kotabommali	Cr.No.03/2021, Charge sheet filed	153(a), 295(a), 120-B, 504 r/w 34 of IPC., Creat law and order problem with Religious conflicts	NIL	NIL
7	The court of The Judicial Magistrate of First class, Kotabommali	Cr.No.44/2021, Charge sheet filed	U/s- 147, 148, 324, 307, 384, 506, 341, 120-B, 109, 188 r/w 149 of IPC and Sec. 123 of The Representation of people act-1951 and Sec.212 of AP panchayatraj act - 1995.,threatning to contesting cnadidate of sarpanch elections and his followers	NIL	NIL
8	Charge Sheet not Filed	Cr.No.88/2021, Under Invistigation	U/s 188, 505(1) (B), 505 (2), 153-A of IPC and Sec 54 Disaster management Act - 2005., vilolation of rules and insulted the and obstructed the police duties	NIL	NIL

తరువాయి 3లో...

2వ పేజీ తరువాయి

9	Hon'ble court of III Addl. Sessions judge -cum-Special Judge for SPE & ACB Cases	Cr.No.29/2021, Charge sheet filed	U/s- 166, 167, 418, 420, 465, 468, 471, 477(A),409, 201, 109,120-B r/w 34 & 37 Of IPC and 12, 13(2) r/w 13(1) (C) and (d) of Prevention of Corruption Act, 1988,miss use of Government funds	NIL	NIL
10	Charge Sheet not Filed	Cr.No.213/2021, Under Invistigation	U/s - 143, 341, 279, 283 r/w 149 of IPC and Sec. 8(B) of The National highway act, 1956, and Sec. 129, 190(2), 119/184, 122 r/w 177 of Motor vehicle act, 1988., public nuisance with motor vehicles at New and old highways of Tekkali	NIL	NIL
11	Judicial Magistrate of First class court, Srikakulam	Cr.No.132/2022, Charge sheet filed	U/s- 353, 109 r/w 34 of IPC,Obstructed the duties of Police at Collectorate , Srikakulam.	NIL	NIL
12	Hon'ble Judicila First class magistrate, Kuppam	Cr.No.25/2023, Charge Sheet Filed	U/s- 153 of IPC, speech against the Police Department	NIL	NIL
13	Quashed by Hon'ble High Court	Cr.No.55/2019, Quashed by Hon'ble High Court	143, 188, r/w 34 of IPC and Sec 32 of Police Act, alligations to violation of rules	NIL	NIL
14	NOT APPLICABLE	Cr.No.46/2020, Disposed on Same day	151 Cr.P.C under preventive arrest act,Prevention of any cognizable offence, Action dropped	NIL	NIL
15	NOT APPLICABLE	Cr.No.310/2022, Disposed on Same day	151 Cr.P.C under preventive arrest act,Prevention of any cognizable offence, Action dropped	NIL	NIL
16	NOT APPLICABLE	Cr.No.204/2023, Disposed on Same day	151 Cr.P.C under preventive arrest act,Prevention of any cognizable offence, Action dropped	NIL	NIL
17	NOT APPLICABLE	Cr.No.211/2023, Disposed on Same day	151 Cr.P.C under preventive arrest act,Prevention of any cognizable offence, Action dropped	NIL	NIL
18	NOT APPLICABLE	Cr.No.217/2023, Disposed on Same day	151 Cr.P.C under preventive arrest act,Prevention of any cognizable offence, Action dropped	NIL	NIL
19	NOT APPLICABLE	Cr.No.23/2020, Disposed on Same day	151 Cr.P.C under preventive arrest act,Prevention of any cognizable offence, Action dropped	NIL	NIL
20	NOT APPLICABLE	Cr.No.348/2022, Disposed on Same day	151 Cr.P.C under preventive arrest act,Prevention of any cognizable offence, Action dropped	NIL	NIL
21	NOT APPLICABLE	Cr.No.21/2021, Disposed on Same day	151 Cr.P.C under preventive arrest act,Prevention of any cognizable offence, Action dropped	NIL	NIL
22	NOT APPLICABLE	Cr.No.516/2019, Disposed on Same day	151 Cr.P.C under preventive arrest act,Prevention of any cognizable offence, Action dropped	NIL	NIL
23	NOT APPLICABLE	Cr.No.271/2019, Disposed on Same day	151 Cr.P.C under preventive arrest act,Prevention of any cognizable offence, Action dropped	NIL	NIL
24	NOT APPLICABLE	Cr.No. 174/2016 , Disposed on Same day	151 Cr.P.C under preventive arrest act,Prevention of any cognizable offence, Action dropped	NIL	NIL

In the case of election to council of states or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency. ATCHANNAIDU KINJARAPU

నివాళ్లర్పిస్తున్న వెంకటేష్

టిడిపి కార్యాలయ కార్యదర్శి మృతి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో కార్యదర్శిగా పని చేస్తున్న గొర్లె వెంకటరమణ (56) గుండెపోటుతో గురువారం నగరంలోని మెడికవర్ ఆస్పత్రిలో మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. నగరంలోని మండల వీధిలో నివాసముంటున్న ఆయన చిన్న నాటి నుంచి ఎన్‌టిఆర్‌కు వీరాభిమాని. తదనంతరం నందమూరి కుటుంబ వారసుల అభిమాన సంఘాల్లో చేరి సేవలందించారు. ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆయనను టిడిపి కార్యాలయ కార్యదర్శిగా నియమిఒచారు. సుదీర్ఘకాలం పాటు కార్యాలయ కార్యదర్శిగా పనిచేసిన ఆయన ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. తిరిగి కోలుకున్న ఆయన బుధవారం రాత్రి గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు, నగర టిడిపి అధ్యక్షులు మాదారపు వెంకటేష్ సహకారంతో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెడికవర్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. గురువారం సాయంత్రం 5 గంటల సమయంలో గుండెపోటు రావడంతో ఆయన కన్నుమూశారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

ప్రజాశక్తి- పలాస

పలాస మండలం కాంట్రాగడ వద్ద గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో అదే గ్రామానికి పి.దుర్యోధన (75) మృతి చెందారు. కాశీబుగ్గ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దుర్యోధన ఉదయం బహిర్భూమికి వెళ్లి వస్తుండగా... ద్విచక్ర వాహనదారుడు ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో దుర్యోధన తలకు తీవ్ర గాయమైంది. వెంటనే స్థానికులు పలాస ప్రభుతాస్పత్రిలో చేర్పించారు. ప్రథమ చికిత్స అనంతరం వైద్యులు జిల్లా సర్వజనాస్పత్రికి రిఫర్ చేశారు. అక్కడ పరిస్థితి విషమించి మృతి చెందారు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు. ఎస్ఐ పారినాయుడు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రత్యేక హోదా

ప్రజాశక్తి- పొందూరు

ఎపికి ప్రత్యేక హోదా కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఆమదాలవలస కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సనపల అన్నాజీరావు అన్నారు. మండలం కింతలి, కని మెట్టలో గురువారం ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపాధి కూలికి రూ.400 చేస్తుందని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటువేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లక్కినేని నారాయణరావు, బొత్స వెంకట్ రమణ, జి.అప్పారావు, సనపల వాసుదేవరావు, సనపల వరదరాజులు, లఖినేని సునీల్ కుమార్ పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

పొరపాట్లకు తావివ్వద్దు

ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. తొలుత ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై మాదిరి పోలింగ్ ఎలా నిర్వహించాలో స్వయంగా వారి చేతుల మీదుగా తెలుసుకోవాలన్నారు. మాక్ పోలింగ్ చేశాక ఆ స్లిప్పులను జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. అనంతరం సిఆర్‌సి (క్లోజ్ రిజల్ట్ క్లియర్) తప్పనిసరిగా చేసిన తర్వాతనే సాధారణ పోలింగ్ మొదలుపెట్టాలన్నారు. పోలింగ్ జరిగే సమయంలో ఇవిఎంలు మొరాయిస్తే, ఏం చేయాలో ప్రతి పిఒ, ఎపిఒకు తెలియాల్సి ఉందన్నారు. ఇవిఎంలో ఒక ఓటు పడిన తర్వాత ఏదైనా సమస్య తలెత్తితే రెండో ఇవిఎంను వినియోగించాలని సూచించారు. పోలింగ్ పూర్తయిన తర్వాత మొదటి ఇవిఎంతో పాటు రెండో ఇవిఎంను రిసెప్షన్ కేంద్రంలో అప్పగించాల్సిన బాధ్యత పిఒపై ఉందన్నారు. పోలింగ్ సమయంలో అనుకోని సంఘటనలు ఏమైనా జరిగితే, ఆ విషయం వెంటనే సంబంధిత సెక్టోరల్ అధికారికి, ఎఆర్‌ఒకు, రిటర్నింగ్ అధికారికి తప్పనిసరిగా తెలియజేయాలన్నారు. కాన్ఫరెన్స్‌లో రిటర్నింగ్ అధికారులు నూరుల్ కమర్, భరత్‌నాయక్, సిహెచ్.రంగయ్య, లక్ష్మణమూర్తి, రామ్మోహన్, సుదర్శన్‌దొర, అప్పారావు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ

జరిగేలా సమన్వయంతో విధులు నిర్వర్తించాలని ఎస్‌పి జి.ఆర్ రాధిక అన్నారు. ఎన్నికల నిమిత్తం జిల్లాకు కేటాయించిన కేంద్ర సాయుధ దళాలు (ఆర్‌పిఎఫ్, ఆర్‌పిఎస్‌ఎఫ్, ఐటిబిపి, రాజస్థాన్ స్పెషల్ ఆర్మ్‌డ్ ఫోర్స్) అధికారులతో జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఎన్నికల రోజున పాటించాల్సిన నియమ నిబంధనలు, రూట్‌మ్యాప్‌పై అవగాహన, పోలింగ్ కేంద్రాలు, చెక్‌పోస్టులు, స్ట్రాంగ్‌రూములు, కౌంటింగ్ కేంద్రాల వద్ద నిర్వర్తించాల్సిన విధులు తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. సమావేశంలో అదనపు ఎస్‌పి జి.ప్రేమ్‌కాజల్, డిఎస్‌పిలు వై.శృతి, జి.నాగేశ్వర్‌రెడ్డి, ఎ.త్రినాథరావు, ఎల్.శేషాద్రి నాయిడు, సాయుధ దళాల అధికారులు పాల్గొన్నారు.

'విజయ'మా? పరాజయమా?

కార్పొరేషన్ చైర్మన్ శ్యామ్‌ప్రసాద్ రెడ్డితోనూ సాయిరాజ్ కుటుంబానికి వైరం కొనసాగుతోంది. యువతకు ఉద్యోగాలు ఇస్తామని మోసం చేశారంటూ నిరుద్యోగ యువకులతో పోలీసులకు ఫిర్యాదు ఇప్పించడంలో సాయిరాజ్ పాత్ర ఉందని ఆయన గతంలోనే ఆరోపించారు. తన ప్రతిష్టను దిగజార్చడం ద్వారా టికెట్ కోసం పోటీ లేకుండా చేసుకున్నారనే ఆవేదన ఆయన అనుచరుల్లో ఉంది. ఇలా టికెట్ కోసం ప్రయత్నిస్తున్న వారిని వ్యూహాత్మకంగా తప్పిస్తూ రావడంపై ముఖ్య నాయకులు లోలోపల మండిపడుతున్నారు. సాయిరాజ్ వైఖరితో విసిగివేశారిన ఇచ్ఛాపురం మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ లాభాల స్వర్ణమణి జనసమీకరణకు తప్ప మిగిలిన సందర్భాల్లో తనను పట్టించుకోవడం లేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, తన వార్డు తప్ప మిగిలిన ప్రాంతాల్లో ప్రచారానికి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కొందరు ముఖ్య నాయకులను ఓడించాలని సాయిరాజ్ ప్రయత్నించడంతో వారంతా ఆగ్రహంతో ఉన్నారు. సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జెడ్‌పిటిసిలు అభ్యర్థులుగా ఉన్న చోట రెబల్స్‌ను ఆయనే నిలిపారన్న విమర్శలున్నాయి. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో వారంతా అన్యమనస్కంగానే ప్రచారంలో పాల్గొంటున్నారు. పార్టీ కోసం తప్పదన్న ఆలోచనతో వారి వెంట నడుస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థుల తరుపున వారి కుటుంబసభ్యులు విస్తృతంగా ప్రచారంలో పాల్గొంటుండగా, ఇక్కడ మాత్రం సాయిరాజ్ పెద్దగా ప్రచారంలో పాల్గొనడం లేదు. దీంతో ముఖ్య నాయకులు తామెందుకు ఎండలో తిరగాలంటూ ప్రశ్నిస్తున్న పరిస్థితి నెలకొంది.

చెప్పకునేందుకు ఒక్క పనీ లేని పరిస్థితి

పార్టీ అధికారంలో ఉన్నా, విజయ జెడ్‌పి చైర్‌పర్సన్‌గా ఉన్నా.. తాము ఈ పనిచేశామని చెప్పుకోవడానికి పెద్దగా అభివృద్ధి పనులూ కనిపించడం లేదు. ఇచ్ఛాపురం మున్సిపాలిటీ ఇంటింటికీ తాగునీరందించేందుకు రూ.58 కోట్లతో సమగ్ర మంచినీటి పథకం శంకుస్థాపన చేసినా, ఇప్పటికీ పూర్తి కాలేదు. దీంతో వేసవి సీజన్ కావడంతో మంచినీరు దొరక్క మహిళలు అవస్థలు పడుతున్నారు. ఎన్నికల సమయంలో ఇది వైసిపికి నష్టదాయకంగా పరిణమించనుందని కేడర్‌లో చర్చ నడుస్తోంది. బాహుదాపై కొత్త వంతెన పనులు టెండరు దశలోనే ఆగిపోయాయి. ఇచ్ఛాపురం, పురుషోత్తపురం ప్రాంతాల్లో హడావుడిగా అర్బన్ హెల్త్ సెంటర్లు ప్రారంభించినా వైద్యులు, సిబ్బంది, మౌలిక వసతుల్లేక వినియోగంలోకి రాకుండా పోయింది.

ప్రచారంలో దూసుకుపోతున్న అశోక్

ఇచ్ఛాపురం నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి అశోక్ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ఈసారి గెలిచి హ్యాట్రిక్ సాధించాలని తీవ్రంగా శ్రమిస్తున్నారు. జనసేనతో అక్కడక్కడా తలెత్తిన సమస్యలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నారు. కూటమి నాయకులు, శ్రేణులతో కలిసి గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం సాగిస్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్నా ఈ ఐదేళ్లలో ప్రజలతో సన్నిహిత సంబంధాలు కొనసాగించడం ఆయనకు సానుకూలంగా ఉంది. నియోజవర్గంలోని పలు గ్రామాలకు చెందిన వైసిపి నాయకుల చేరికతో కొంత బలంగా కనిపిస్తోంది. గత ఎన్నికల్లో విడివిడిగా పోటీ చేసి గెలుపొందిన నేపథ్యంలో ప్రస్తుతం జనసేన మద్దతు కూడా కలిసి రావడంతో తాము గట్టెక్కుతామని టిడిపి నాయకులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు, వైసిపిలో నెలకొన్న అసంతృప్తి తమకు కొంత కలిసొచ్చి విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

ముందస్తు ఏర్పాట్లు పూర్తి

పోలింగ్ సిబ్బందికి వాహనాల ఏర్పాటు తదితర అంశాలపై తీసుకున్న చర్యలను వివరించారు. ఇవిఎంల్లో ఏవైనా సాంకేతిక లోపం తలెత్తితే అప్పటికప్పుడు పునరుద్ధరించేందుకు, కొత్తవి ఏర్పాటు చేసేందుకు ఆయా పోలింగ్ కేంద్రాలకు 15 నిమిషాల్లోనే చేరుకునేలా 21 మందితో బెల్ ఇంజినీర్లను సిద్ధంగా ఉంచామని తెలిపారు. క్యూ లైన్ల నిర్వహణ కోసం ఎన్‌సిసి, ఎన్‌ఎస్‌ఎస్, మాజీ సైనికోద్యోగుల సేవలను వినియోగిస్తున్నట్లు చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అసిస్టెంట్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, డిఆర్‌ఒ ఎం.గణపతిరావు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Format C-1

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25th September, 2018, of Hon 'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate: **Sri. KOONA RAVI KUMAR**

Name of political party: **TELUGUDESAM**

(Independent candidates should write "Independent" here)

Name of Election : **Andhra Pradesh Legislative Assembly**

*Name of Constituency: **06-AMADALAVALASA Assembly Constituency**

I **KOONA RAVI KUMAR** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal cases

S.I. No.	Name of Court	Case no, and dated.	Status of Case(s)	Status of Section(s) of Acts Concerned and dated case(s) and brief description of offence(s)
1.	Judicial Magistrate of First Class Court,Srikakulam	Cr.No.174/2021 Of Srikakulam II Town Police Station, Srikakulam Dist	Pending trail	For the offence U/s.353, 506 r/w.34 IPC, offence against public servant
2.	Un Numbered CC	Cr.No. 1092/2022 of Srikakulam IITown Police Station, Srikakulam Dist	Charge sheet filed on 15-06-2023 Judicial 1st Class Magistrate, Srikakulam	For the offence U/s.188 IPC Sec.3 of A.P.epidemic Act, 51(b) of National Disaster Management Act, Covid case
3.	Not available	Cr.No.113/2019 of Sarubujjili Police Station, Srikakulam Dist	Pending trail, case record transferred to Special Court at Vijayawada (cases against MPs & MLAs)	For the offence U/s353, 427, 506, 143, r/w.149 IPC and Sec.3 of PDPP Act, 1984, offence against public servant
4.	Not Applicable	Cr.No.374/2020, of Ponduru Police Station, Srikakulam Dist	Transferred to Special Court at Vijayawada (cases against MPs & MLAs) on 26-09-2023	U/s.353, 506 r/w.34 IPC & Sec. 51(b) of National Disaster Management Act, offence against public servant and Covid case
5.	Not Applicable	Cr.No.400/2020 of Ponduru Police Station, Srikakulam Dist	-do-	U/s.506 IPC, 155(3) Cr.P.C.
6.	Not Applicable	Cr.No.63/2021 of Ponduru Police Station, Srikakulam Dist	Judicial Magistrate of 1st Class, Ponduru in C.C. NO. 211/2021	U/s.147, 148, 353, 188 r/w149 I.P.C.
7.	Not Applicable	Cr.No.65/2021 of Ponduru Police Station, Srikakulam Dist	Judicial Magistrate of 1st Class, Ponduru in C.C. NO. 105/2021	U/s.147, 148, 447, 379, 352, 427 r/w.149 IPC
8.	Not Applicable	Cr.No.36/2020 of Sarubujjili Police Station, Srikakulam Dist	Under investigation	Offences Us/s.353, 506 r/w 109 of IPC offence against public servant
9.	Not Applicable	Cr.No.38/2023 of Ponduru Police Station, Srikakulam Dist	Under investigation	Offences U/s.304-A, 201, 447, 379r/w.34 IPC Sec.3(2)(e) of PDPP Act

తరువాయి 5లో...

4వ పేజీ తరువాయి

10.	Not Applicable	Cr.No.151/2021 of Amadalavalasa Police Station, Srikakulam Dist	Under investigation	Offences U/s 188 IPC. Sec.3 of AP Epidemic Act, 1897, Covid case
11.	Not Applicable	Cr.No.156/2021 of Amadalavalasa Police Stations, Srikakulam Dist	Under investigation	Offences U/s .341, 188 IPC. Sec.3 of AP Epidemic Act, 1897, Covid case
12.	Not Applicable	Cr.No.31/2022 of Amadalavalasa Police Station, Srikakulam Dist	Under investigation	Offences U/s 504 IPC r/w. 155 (2) Cr.PC
13.	Not Applicable	Cr.No.133/2021 Pathapatnam Police Station, Srikakulam Dist	Under investigation	Offence U/s.188, 269, 341, 283, R/w.34 IPC Sec.8-B of NH Act, 1956, Sec.3 of Epidemic Disease Act, 1897, Covid case
14.	Not Applicable	Cr.No.480/2020 of Amadalavalasa Police Station, Srikakulam Dist	Under investigation	U/s 188, 269 Wrongful restraint and Dis-obedience order duly promulgated by public servant and Covid-19 regulations.
15.	Not Applicable	Cr.NO. 132/2024 of Akivedu Police Station, West Godavari Dist	Under investigation	U/s 188, 143 r/w 149 Dis-obedience order duly promulgated by public servant, unlawful assembly with a common object

(**B**) Details about cases of convection for criminal offences

S.I. No.	Name of Court Case No.	Description of Offence(s) & Punishment Imposed	Maximum Punishment imposed
	Not Applicable	Not Applicable	Not Applicable

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Sd/-KOONA RAVI KUMAR
06- AMADALAVALASA Assembly Constituency
TELUGUDESAM

అశోక్ సతీమణి ప్రచారం

ప్రజాశక్తి- కవిటి

ఇచ్ఛాపురం నియోజకవర్గానికి ఎమ్మెల్యే బెందాళం అశోక్‌తోనే అభివృద్ధి సాధ్యమని, ఇప్పటికే అది రుజువైందని టిడిపి నాయకులు రెయ్యి కోదండ కృష్ణ, ఎమ్మెల్యే భార్య నీలోత్పల అన్నారు. కవిటి మండలం బల్లిపుట్టుగలో టిడిపి, జనసేన నాయకులు, అభిమానులతో కలసి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యే అశోక్, ఎంపీ రామ్మోహన్ నాయుడును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. సమయం తక్కువగా ఉందని, మన భవిష్యత్, మన బిడ్డల భవిష్యత్ కోసం చంద్రబాబు అధికారంలోకి రావాలని అన్నారు. మరోసారి ఆదరించి ఎమ్మెల్యే అశోక్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పొందల కృష్ణారావు, సీపాన వెంకటరమణ, బెందాళం రమేష్, బార్ల చినబాబు, వజ్జ గోపి, బెందాళం తిరుమల, బార్ల సతీష్, బార్ల ప్రదీప్ పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : 'ఉపాధి' కూలీలతో మాట్లాడుతున్న నీలోత్పల

ఇచ్ఛాపురం : ఎమ్మెల్యే అభ్యర్థి బెందాళం అశోక్, ఎంపీ అభ్యర్థి కింజరాపు రామ్మోహన్ నాయుడు గెలుపు కోసం ఎమ్మెల్యే అశోక్ సతీమణి బెందాళం నీలోత్పల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని తేలుకుంచి పంచాయతీలో ఉపాధి కూలీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. కార్యక్రమంలో దక్కత ఢిల్లీరావు, దుర్గాసి నీలవేణి, దక్కత శ్రీను, ఎల్.పద్మనాభం, కామేశ్వరరావు, ఎస్.సహదేవ్, కె.నరేంద్ర, బాబ్జి, గోపి, ధర్మరాజు, నూకరాజు పాల్గొన్నారు.

శిరీష గెలుపునకు కృషి

ప్రజాశక్తి- పలాస

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌతు శిరీష గెలుపునకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని నియోజకవర్గం సమన్వయకర్త యార్లగడ్డ వెంకన్న చౌదరి కోరారు. స్థానిక టిడిపి కార్యాలయంలో వైసిపి నాయకులు సప్ప మన్మథ గురువారం టిడిపిలో చేరారు. ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పలాస నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే గౌతు శిరీషను ఎమ్మెల్యేగా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, గాలి కృష్ణారావు, డొక్కరి శంకర్, కొరికాన శంకర్, అంబటి కృష్ణమూర్తి, సప్ప నవీన్ పాల్గొన్నారు. అలాగే టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌతు శిరీష సమక్షంలో మందస మండలం బోగాబందకు చెందిన బమ్మిడి శ్రీనివాసరావు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఆయనకు గౌతు శిరీష టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇదిలా ఉండగా శ్రీనివాస రావు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసేందుకు నామినేషన్ వేయగా, పూర్తి వివరాలు లేకపోవడంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి తిరస్కరించారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్‌రావు ఉన్నారు.

పార్టీలోకి ఆహ్వానిస్తున్న వెంకన్న చౌదరి

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM
O.S. 25/2023

Between:-
Komati Veerayya, S/o Late Nandayya, aged 50 years, resides of D.No.35-93-340/1, Indiranagar-V, Kancharapalem, Visakhapatnam, ...Petitioner/Plaintiff
And:
Damera Venkata Rao, S/o Late Jagannadha Rao, aged about 67 years. business, resident of D.No 12-5-13, Plat No.11, SBI Colony, Arasavalli Road, Srikakulam District ....Respondent/Defendant

NOTICE

It is informed that the above matter O.S.25/2023 on the file of HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM. Is stands posted on **20- 06-2024** for appearance of defendant and you are to appear on afore said date before the HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM about **at 10.30 AM,** in person or through pleader other wise the above matter will decide against you.
Hence this notice.

GONDU JANARDHANARAO
ADVOCATE FOR PETITIONER,
SRIKAKULAM
CELL NO. 9849196744.

IN THE HONOURABLE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE (PROHIBITION & EXCISE COURT) AT SRIKAKULAM
O.S.212/2022

Between:
Reddi Varalakshmi. ..Plaintiff.
And:
Banna Thavitamma & 3 others ...Defendants.
To,
D-2: Banna Lakshmana Rao, S/o late Appa Rao, aged about 40 years, Hindu, resident of Balaga, Near Jawahar Children School, Srikakulam Town and District.
D-4: M.Neeraja, w/o Lakshmana Rao, aged about 38 years, Hindu, Household duties, resident of Mendapeta village, Srikurmam post, Gara mandal, Srikakulam District.

Please take notice in the above matter that the above numbered matter is posted to **18-6-2024** for your appearence. So you are here by directed to appear before the above court **at 10:30 AM., on 18-6-2024**in person or through Advocate without fail. otherwise the mattar will be decided in your absence

// BY COURT ORDER. //

P.S. GANDHI
ADVOCATE, SRIKAKULAM,
CELL: 9398029523.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM.
I.A. 36/2023 in O.S. 05/2023.

Between:
Chapara Barathi. ...Petitioner/Plaintiff.
And:
Sanapala Bhaskararao and 4 others. ...Respondents/Defendants.
To,
R-5: Birlangi Yerranna, S/o late Krishna Murthy, Purushothapuram village, Sarubujjili Mandalam, Srikakulam District.

NOTICE

Take notice that the application by the above is posted for hearing **at 10-30A.M.,** on **03-07-2024** before the above said court and it you want to contest the matter your may do so either in person or by a duly instructed pleader and if you fail to show cause matter will be decided in your absence and expert.

// BY COURT ORDER. //

MEDIMI KALIPRASAD
ADVOCATE,
R.K.NAGAR COLONY, SRIKAKULAM,
CELL: 6485423888,8309036195.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM.
O.S. 05/2023.

Between:
Chapara Barathi. ...Plaintiff.
And:
Sanapala Bhaskararao and 4 others. ...Defendants.
To,
D-5: Birlangi Yerranna, S/o late Krishna Murthy, Purushothapuram village, Sarubujjili Mandalam, Srikakulam District.

NOTICE

Please take notice that the above suit filed by the plaintiff against you for specific performance of agreement of sale, which stands posted to **03-07-202** for your appearance and notice to you. So you pleased attend on the said date **at about 10-30 A.M.,** before the above court by personally or through your agent, otherwise the matter will be decided in your absence.

// BY COURT ORDER. //

MEDIMI KALIPRASAD
ADVOCATE,
R.K.NAGAR COLONY, SRIKAKULAM,
CELL: 6485423888,8309036195.

నాన్న, అన్నయ్యను గెలిపించాలి

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

టెక్కలి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా మా నాన్న కింజరాపు అచ్చెన్నాయుడును, ఎంపీ అభ్యర్థిగా అన్నయ్య కింజరాపు రామ్మోహన్ నాయుడును సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కింజరాపు కృష్ణమోహన్ నాయుడు ప్రజలకు కోరారు. మండలంలోని కొత్తపేట పంచాయతీలో టిడిపి నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఏయే సంక్షేమ పథకాలు అందుతాయో వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మక్క లక్ష్మణరావు, ధర్మాన నాగరాజు, పల్లి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి- కొత్తూరు

మధ్యవర్తులు లేకుండా అర్హులందరికీ సిఎం జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందించారని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని పారాపురం నుంచి కొత్తూరు నాలుగు రోడ్ల కూడలి వరకూ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగన్ సిఎం కావాలన్నారు. అభివృద్ధి, సంక్షేమం వైసిపితోనే సాధ్యమని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తనను, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌ను గెలిపించాలని ఓటర్లను ఓరారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి కె.భాగ్యవతి, ఎంపిపి సవర సావిత్రి, సర్పంచ్‌లు పి.కృష్ణవేణి, కె.రత్నాలు, అశోక్‌కుమార్, సారిపల్లి ప్రసాదరావు, గోగుల వరప్రసాదరావు, జి.రత్నకుమారి, జె.మహాలక్ష్మి, జి.ఆనందరావు, ఎల్.తిరుపతిరావు, రామకృష్ణ పాల్గొన్నారు.

రోడ్ షో నిర్వహిస్తున్న రెడ్డి శాంతి

రైల్వేస్టేషన్‌లో కుర్చీలు వేస్తే అభివృద్ధా?

పశుసంవర్ధశాఖ మంత్రి అప్పలరాజు

ప్రజాశక్తి- పలాస

జిల్లాలో కింజరాపు కుటుంబం, పలాసలో గౌతు కుటుంబం ఏళ్ల పాటు పదవులు అనుభవించారే తప్ప జిల్లాకు గానీ, పలాస నియోజకవర్గానికి ఏ అభివృద్ధి చేశారని, పలాస రైల్వేస్టేషన్‌లో ఎంపీ నిధులతో కుర్చీలు వేస్తే అభివృద్ధి అవుతుందా? అని పశు సంవర్ధకశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు విమర్శించారు. మండలంలోని శాసనం, సున్నాడ, మరదరాజపురం, టెక్కలిపట్నం గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా, మంత్రిగా పదవి

ప్రచారం చేస్తున్న మంత్రి సీదిరి అప్పలరాజు

చేపట్టి రూ.700 కోట్ల వ్యయంతో ఇంటింటికీ తాగునీరు సరఫరా, రూ.50 కోట్ల వ్యయంతో కిడ్నీ పరిశోధనా కేంద్రం, 200 పడకల ఆస్పత్రి నిర్మాణం చేపట్టి ప్రారంభించామని తెలిపారు. టెక్కలిపట్నం పాఠశాలను అప్‌గ్రేడ్ చేశామన్నారు. కాశీబుగ్గ రైల్వే వంతెన పనులు ముమ్మరంగా సాగుతున్నాయని చెప్పారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పలాస పిఎసిఎస్ అధ్యక్షులు పైల వెంకటరావు, చిట్టి పలాస ఎంపిపి ఉంగ ప్రవీణ, ఎంపిపి ప్రతినిధి ఉంగ సాయికృష్ణ, పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు చింతాడ మాధవరావు, మాజీ ఎంపిపి కొయ్య శ్రీనివాసరావురెడ్డి, గొర్రెల వేణుగోపాల్, మామిడి నరసింహమూర్తి, రౌతు శంకరరావు, రాజు పండా, మోహన్ మిశ్రా, రాకేష్ రెడ్డి పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తా

మాట్లాడుతున్న గౌతు శిరీష

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌతు శిరీష అన్నారు. మండలంలోని రాజాం, మర్రిపాడు, తర్లాగడూరు, ఒంకులూరు, మెట్టూరు, గునుపల్లి, చీపురుపల్లి, శివరంపురం, గల్లి, అమలపాడు, ఉద్దానం రామకృష్ణాపురం, గోవిందపురం గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిడిపి హయాంలోనే మత్స్యకారుల అభివృద్ధి జరిగిందన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే వేట నిషేధ సమయంలో రూ.20 వేలు అందజేస్తామని తెలిపారు. వైసిపి నాయకులతో టిడిపి నాయకులు ఎంతో ఇబ్బందులు పడ్డారని, ఎవరూ ఎటువంటి భయపడకుండా ఓట్లు వేయాలని అన్నారు. అనంతరం టిడిపి మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. జీడికి మద్దతు ధర కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కూటమి నాయకులు డాక్టర్ దుర్గారావు, కొర్రాయి బాలకృష్ణ, పుచ్చ ఈశ్వరరావు, దువ్వాడ హేమాబాబు చౌదరి, కార్ని రమణ, దున్న షణ్ముఖరావు, చింత నారాయణ, సాంబమూర్తి, జోగి తిరుపతి, లైసెట్టి భీమారావు, సురేఖ, జయరాం చౌదరి, చక్రవర్తి, సూరాడ మోహనరావు, జె.జె.రావు, శాంతారావు పాల్గొన్నారు.

జీడికి 'మద్దతు' కల్పిస్తాం

ప్రజాశక్తి- మందస, వజ్రపుకొత్తూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆంధ్రాను నాశినం చేశాయని, ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపిస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం పోరాటం చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మజ్జి త్రినాథ్‌బాబు అన్నారు. మందస మండలంలోని పితాతోలి, దేవుపురం, వజ్రపుకొత్తూరు మండలం పూండి, బొడ్డపాడు తదితర ప్రాంతాల్లో గురువారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జీడికి, కొబ్బరికి గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషి చేసి రైతులకు అండగా ఉంటామని అన్నారు. ఉద్దాన ప్రాంతంలో ఎలుగు దాడులతో మృతి చెందినా పాలకులు పట్టించుకోవడం లేదని అన్నారు. అధికారంలోకి వస్తే ఎలుగు దాడుల నియంత్రణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అయితే రాష్ట్రానికి ప్రత్యేక హోదాపై తొలి సంతకం చేస్తారని అన్నారు. అలాగే విభజన హామీలన్నీ తు.చ తప్పకుండా అమలు చేస్తారని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలోనే ఉపాధి

ప్రచారం చేస్తున్న త్రినాథ్‌బాబు

హామీ చట్టాన్ని తీసుకొచ్చారని వివరించారు. రానున్న ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీలో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దువ్వాడ జీవితేశ్వరరావు, కొర్ల హేమారావు చౌదరి, బద్రి సీతమ్మ, దుంపల చలవతి, కె.విశ్వనాథం, వెంకటరావు, ఉప్పాడ రాజారావు, కొర్ల విశ్వనాథం పైడి పట్టాభి రామారావు పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటేయొచ్చు

పోలింగ్ కేంద్రాల్లో మెరుగైన మౌలిక వసతులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం

ఇంట్లో ఏదైనా వేడుక జరిగితే ఎంత మంది బంధువులు వస్తారో ముందుగా అంచనా వేసి.. అందుకు తగ్గట్టు మంచి భోజన, వసతి ఏర్పాట్లు చేస్తాం. అయితే ఆహ్వానం అందుకుని అందులో సగం మందీ రాకపోతే వారి కోసం సిద్ధం చేసిన వంటలు, చేసిన ఏర్పాట్లన్నీ వృధా పోయినట్లే. అప్పుడు ఎంతలా బాధ పడతామో కదా! పోలింగ్ శత శాతం జరగాలని ఆయా పోలింగ్ కేంద్రాల్లో కూడా రోజుల తరబడి చేసిన ఏర్పాట్లు కూడా అలాంటివే మరి. ఐదేళ్లకు ఒకసారి వచ్చే ఈ ప్రజాస్వామ్య పండుగలో 50-60 శాతం కూడా పోలింగ్ నమోదు కాని కొన్ని కేంద్రాలున్నాయి. ఇక్కడ వంద నమోదు కోసం అన్ని ఏర్పాట్లు చేస్తారు. కానీ, ఫలితం దక్కకపోవడంతో యంత్రాంగం కూడా మదనపడుతుంది. ఎండలో గంటల కొద్దీ లైన్‌లో నిలబడాలనో.. తాగునీరు, మరుగుదొడ్ల సదుపాయం ఉండదనో.. పోలింగ్ కేంద్రాల్లో ఉక్కపోతనే చిన్నచిన్న కారణాలతో చాలా మంది ఓటు వేసేందుకు దూరంగా ఉంటున్నారు. ఈ పరిస్థితులను సమూలంగా మార్చాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. అందులో భాగంగానే అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించారు. ఉన్న వసతులనే ఎన్నికలకు అనువుగా తీర్చేదిద్దేందుకు పూర్తి ఏర్పాట్లు చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి పోలింగ్ కేంద్రంలో మండుటెండలకు ఓటర్లు ఇబ్బందులు పడకుండా పటిష్ఠ చర్యలు తీసుకున్నారు. వృద్ధుల నుంచి

యువకుల వరకు ప్రతిఒక్కరూ ఓటుహక్కును సద్వినియోగం చేసుకునేందుకు మౌలిక వసతుల లేమి అడ్డురాకుండా సన్నాహాలు చేశారు. ఇప్పటికే 85 ఏళ్ల పైబడిన వృద్ధులు, దివ్యాంగులు ఇంటి వద్ద ఓటు వేసే కార్యక్రమం పూర్తయింది. గడిచిన ఆరు నెలలుగా పోలింగ్ కేంద్రాల్లో క్షేత్రస్థాయి అధికారులు పంపిన వాటికి అధికారులు ఆమోదం తెలిపిన పనులు పూర్తిచేశారు. ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంపునకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతూ ఓటర్లను చైతన్య పరుస్తున్నారు. ప్రతిచోటా హెల్ప్ డెస్క్, ఎటు వెళ్లాలో తెలిపే గ్లో సైన్ బోర్డులు, యువతను, మహిళలను, ప్రత్యేకంగా దివ్యాంగులను ఆకట్టుకునేందుకు మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం లాంటి వాటిపై ఈసారి ప్రత్యేకంగా దృష్టి సారించారు.

వేసవిలో ఇబ్బందులు లేకుండా..

జిల్లాలోని 8 నియోజకవర్గాల్లో 2,358 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా ఉన్న 18,92,382 మంది ఓటర్లు ఆయా పోలింగ్ కేంద్రాల్లో మే 13న పోలింగ్‌లో పాలోనున్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద షామియానాలు, చల్లటి నీరు, ఫ్యాన్లు ఏర్పాటు చేస్తున్నారు. ఏర్పాట్లపై ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు, మున్సిపాలిటీ సిబ్బందికి ఇప్పటికే అవగాహన కల్పించారు. ప్రధానంగా విద్యుత్ సౌకర్యం, దివ్యాంగులకు వీల్‌చైర్లు, వృద్ధులకు, వికలాంగులు సులువుగా కేంద్రంలోకి వెళ్లేందుకు ర్యాంపులు ఏర్పాటు చేశారు. విధుల్లో ఉన్న సిబ్బంది ఇబ్బందులు పడకుండా మరుగుదొడ్లు, నీటి సౌకర్యం, భోజన వసతి కల్పించేందుకు ఉన్నతాధికారులు పోలింగ్ కేంద్రాల వారీగా నిధులు మంజూరు చేశారు.

ఓటేయడం మన నైతిక బాధ్యత

ప్రజాస్వామ్యంలో జాతి, కుల, మతాలకు అతీతంగా ఎన్నికల ప్రాభవాన్ని నిలబెట్టేలా నిష్పక్షపాతంగా ప్రతిఒక్కరూ ఓటు వేయాలి. అందుకోసం జిల్లా యంత్రాంగం స్వేచ్ఛాయుత వాతావరణం కల్పిస్తోంది. రాజ్యాంగంపై విశ్వాసంతో దేశ సంప్రదాయాలను గౌరవించాలి. ఓటు హక్కు వినియోగించుకోవడంలో ఎలాంటి ప్రలోభాలకు గురికావద్దు. ప్రతిఒక్కరూ పోలింగ్ కేంద్రానికి వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చైతన్యవంతులు కావాలి. అందుకు తగ్గ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం.

- మనజీర్ జిలానీ సమూన్, జిల్లా ఎన్నికల అధికారి

ఇండియా ఫోరం అభ్యర్థులను గెలిపించాలి

టెక్కలి రూరల్ : ప్రచారం చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశాయని, ఇండియా ఫోరం అభ్యర్థులను బలపర్చి మతోన్మాద బిజెపిని, వారి మద్దతుదారులను ఓడించాలని సిపిఎం నాయకులు నంబూరు షణ్ముఖరావు, కొల్లి యల్లయ్య ఓటర్లకు పిలుపునిచ్చారు. టెక్కలి మండలంలోని మేఘవరం, ముఖలింగపురం, నర్సింగపల్లి పంచాయతీల్లో గురువారం ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. టెక్కలి అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో ఉన్న కిల్లి కృపారాణి, పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీలో ఉన్న పేడాడ పరమేశ్వరరావు హస్తం గుర్తుపై ఓట్లువేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ కంపెనీలు సంస్థలకు సహాయ పడుతూ ప్రజల ఆస్తులకు, కార్మిక హక్కులకు నష్టం కలిగిస్తూ మతోన్మాదాన్ని పెంచుతూ, నిర్బంధాలకు పాల్పడుతున్న పార్టీలను ఓడిద్దాం అంటూ సిపిఎం నాయకులు ప్రచారం చేశారు. కార్యక్రమంలో యు.లక్ష్మణరావు, ధర్మారావు, నరసమ్మ, బొంతు అప్పారావు, ప్రసాద్ పాల్గొన్నారు.

నందిగాం : మండలంలోని చెరుకుపల్లి, పి.వి.పురం, హరిదాసుపురం, ఆనందపురం, మాదిగాపురం తదితర గ్రామాల్లో సిపిఎం నాయకులు నంబూరు షణ్ముఖరావు, బగాది వాసుదేవరావు, పాలిన సాంబమూర్తిలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కిల్లి కృపారాణిని, పార్లమెంటరీ అభ్యర్థి పేరాడ పరమేశ్వరరావులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఇంటింటికీ వెళ్లి పోస్టర్లను పంపిణీ చేశారు.

పలాస : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాయని, వారికి అడ్డుగా నిలబడి రాష్ట్రాన్ని కాపాడాలంటే ఇండియా కూటమి అభ్యర్థులను తప్పకుండా గెలిపించాల్సిన అవసర ముందని సిపిఎం నాయకులు ఎన్.గణపతి అన్నారు. మండలంలోని రంగోయి, గురుదాసుపురం, కొబ్బరూరు, నీలావతి, మాకన్నపల్లి, బొడ్డపాడు, గరుడభద్ర, ధర్మపురం, రాజాం, మందస మండలం మందస, ఆర్.కె.పురం, సారంగిపురం, పితాతోలి, తదితర గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎక్కడ చూసినా అసంపూర్తిగా పనులు, బాగుచేయని రిజర్వాయర్లతో రైతులు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఆఫ్‌షోర్ పూర్తి చేస్తామని చెప్పి తట్టెడు మట్టి కూడా వేయలేదన్నారు. గిరిజన గ్రామాల్లో కనీస వసతులు కూడా కల్పించలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో పలాస ఎమ్మెల్యే కాంగ్రెస్ అభ్యర్థి మజ్జి త్రినాథ్‌బాబు, పార్లమెంటు అభ్యర్థి పేరాడ పరమేశ్వరరావు హస్తం గుర్తుపై ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు యం.ధర్మారావు, యం.పరశురామ్, తాతయ్య, సంతోష్, కె.కేశవరావు, ఏకాశి, దుర్యోధన, కృష్ణారావు, లచ్చయ్య పాల్గొన్నారు.

పలాస : ప్రచారం చేస్తున్న సిపిఎం నాయకులు

అస్త్రశస్త్రాలు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ఎన్నికల సమయం సమీపిస్తుండటంతో ప్రధాన పార్టీలు అస్త్రశస్త్రాలతో దూసుకుపోతున్నారు. టిడిపికి కంచుకోటగా ఉన్న ఇచ్ఛాపురంలో ఈసారి కూటమి బలం రెట్టింపుగా టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు తమ బలగాలతో వైసిపికి ముచ్చెమటలు పట్టేస్తున్నాయి. సాధారణంగా మూడు పార్టీలు కదా ఎలాగైనా విభేధాలు రావా? వాటిని అవకాశంగా తీసుకొని ముందుకెళ్లాలని కొంతమంది వైసిపి నేతల ఆలోచనకు బ్రేక్ చేస్తూ... కూటమి సమిష్టిగా అభ్యర్థి విజయానికి విశేషంగా కృషి చేస్తున్నారు. వైసిపి పల్లినిద్రకు గ్రామాల్లో సానుభూతి వస్తున్న నేపథ్యంలో వెంటనే మేల్కొన్న కూటమి పార్టీ కేడర్ తమకి అనుకూలంగా మలుచుకునే ప్రయత్నాలు ముమ్మరం చేసింది. నియోజకవర్గంలో టిడిపి పార్టీకి ముందు నుంచి గట్టి మద్దతు ఇస్తున్న నేతలను కలుస్తూ... కూటమి పార్టీ అధికారంలోకి వస్తుందని, ఇక్కడ వైసిపికి ఓట్లు వేసినా వృథా అని నచ్చచెపుతూ చాపకింద నీరులా కేడర్ పనిచేస్తుంది. జనసైనికులూ దూకుడు పెంచారు. వచ్చే ఎన్నికల్లో ఫలితాల్లో మెజారిటీతో తమ సత్తా చూపేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. కవిటి, సోంపేట మండలాలకు సంబంధించి కీలక వైసిపి నాయకులు టిడిపిలో చేరడంతో వైసిపికి ఊహించని దెబ్బనే చెప్పాలి. టిడిపిలో వీరి చేరికలు మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. నేతలు, కార్యకర్తలు చేరికలతో టిడిపి దూకుడు పెంచుకుంటూ పోతున్నారు. వైసిపికి ప్రధాన అస్త్రంగా రాజీనామా చేసిన వాలంటీర్లను రంగంలో దించారు. ప్రజలతో ఐదేళ్ల సత్సంబంధాలు ఉండడంతో దూకుడుగా ప్రచారం చేస్తున్నారు. రాజీనామా చేసిన వైసిపి కోసం పనిచేయాలని నాయకులు సూచించారు. దీంతో వారు కూడా కార్యకర్తలుగా ప్రచారం చేస్తున్నారు. వీరి ప్రచార తీరు తెన్నులపైనా కూటమి నిఘా పెట్టింది. అవసరమైతే డబ్బులు లాంటివి ప్రలోభాలు గురిచేస్తే ఎన్నికల నిఘా బృందాలకు ఫిర్యాదు చేయడానికీ వెనుకాడమని కూటమి నేతలు స్పష్టం చేస్తున్నారు. దీంతో కొంత మంది వాలంటీర్లు ప్రచారానికి వెళ్లాలంటే భయపడే పరిస్థితి నెలకొంది. దీంతో అధికార వైసిపికి కూటమి పార్టీలు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు ముచ్చెమటలు పట్టిస్తున్నారు. పోలింగ్ సమీపిస్తున్న తరుణంలో వైసిపి నేతలు సొంత గ్రామాలకు, వార్డుకే పరిమితమై అంతర్గత ప్రచారాలపై దృష్టిసారించారు. సిఎం జగన్ రోడ్ షోతో దూకుడు పెంచినా.. వైసిపికి లోలోన మాత్రం కూటమి భయం పట్టుకుందని ప్రచారం జోరుగా సాగుతుంది. వైసిపి ఈసారి పోల్ మేనేజ్‌మెంట్ బాధ్యత ఐ ప్యాక్ బృందం కనుసన్నల్లో వెళ్లడంతో పార్టీ బాధ్యతలు చూస్తున్న చోటామోట నేతలతో పాటు పోటీ చేస్తున్న అభ్యర్థికి పెద్ద తలనొప్పిగా మారింది. ఐ ప్యాక్ బృందం కార్యకలాపాలపై నిఘా బృందం ప్రత్యేక దృష్టి సారించింది. పోలింగ్‌కి దగ్గర పడుతున్న కొద్దీ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులకు టెన్షన్ మొదలైంది. ఇచ్ఛాపురంలో హోరాహోరీగా సాగుతున్న ప్రచారాలు, హంగులు, ఆర్భాటాలతో వైసిపి బోనికొడుతుందా? టిడిపి హ్యాట్రిక్ కొడుతుందా? అని సర్వత్రా ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు.

తొలిసారిగా లింగాలవలసలో అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి- టెక్కలి

మండలంలోని లింగాలవలసలో టిడిపి అభ్యర్థి కింజరాపు అచ్చెన్నాయుడు చేపట్టిన ప్రచారం చేసిన ప్రసంగాలు రాజకీయంగా ప్రాధాన్యతని చోటుచేసుకుంది. హరిశ్చంద్రపురం నియోజకవర్గం నుంచి ఇప్పటి టెక్కలి నియోజక వర్గం వరకు పరిశీలిస్తే లింగాలవలసలో అచ్చెన్నాయుడు అడుగు పెట్టిన దాఖలాలు లేవు. రాజకీయంలోకి ప్రవేశించి సుమారు మూడున్నర దశాబ్దాల కాలం తర్వాత మెట్టమెదటిసారిగా లింగాలవలస వెళ్లి ప్రచారం చేపట్టడం రాజకీయ విశ్లేషకుల్లో ప్రాధాన్యత కల్పించింది. అచ్చెన్నాయుడు మెట్టమెదటిసారిగా లింగాలవలసలో ప్రచారం నిమిత్తం అడుగుపెట్టడమే కాక, అక్కడి ప్రజలు ఆయనకు నీరాజనాలు పలకడం విశేషం. వైసిపికి చెందిన టెక్కలి జడ్‌పిటిసి దువ్వాడ వాణి కన్న ఊరు, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ అత్తవారి గ్రామం కావడంతో ఈ అంశం ప్రాధాన్యతను సంతరించుకుంది. కాగా, లింగాలవలసలో బుధవారం రాత్రి అచ్చెన్నాయుడు చేసిన ప్రసంగం కూడా ప్రాధాన్యతని చోటుచేసుకుంది. తన ప్రత్యర్థి అయిన దువ్వాడ శ్రీనివాస్ వైఖరిని పరోక్షంగా వ్యాఖ్యానిస్తూ... సంపతరావు అనే ఇంటి పేరు రాజకీయంగా గుర్తింపుని తీసుకువచ్చిందని, అటువంటి కుటుంబానికి అన్యాయం చేయడం బాధాకర మని అచ్చెన్న చెప్పడం విశేషం. అదేవిధంగా టెక్కలి నియోజకవర్గంలో ఒక పౌరునిగా మాట్లాడుతున్నానని వ్యాఖ్యానించడం మరో

ప్రచారంలో మాట్లాడుతున్న అచ్చెన్నాయుడు

ప్రాధాన్యతని సంతరించుకుంది. కోటబొమ్మాళి మండలం నిమ్మాడ తర్వాత గుర్తింపు తీసుకు వచ్చే గ్రామంగా లింగాలవలసను తీర్చిదిద్దుతానని, వ్యవసాయ పరంగా రైతాంగానికి ఆదుకునే క్రమంలో కాంట్రగడ రిజర్వాయరు నిర్మాణం చేపడతానని హామీ నిచ్చారు. శాంతయుతంగా అచ్చెన్న చేసిన వ్యాఖ్యలు, ప్రసంగాలు ఆకట్టుకోవడమే గాక, ఆలోచింపజేసే విధంగా ఉన్నాయని గ్రామస్తులు అంటున్నారు. మెట్టమెదటిసారిగా లింగాలవలసలో అచ్చెన్నాయుడు ఎన్నికల ప్రచారం చేపట్టడం గమనార్హం. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సంపతరావు సుజాత, సంపతరావు రవీంద్ర నాయకత్వంలో ప్రచారం చేపట్టారు.

మాట్లాడుతున్న పరమేశ్వరరావు

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

ప్రజాశక్తి- టెక్కలి

కాంగ్రెస్ పార్టీ వల్లే రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ఇండియా ఫోరం ఎంపీ అభ్యర్థి డాక్టర్ పేడాడ పరమేశ్వరరావు అన్నారు. నరసన్నపేట, పాతపట్నం మండలాల్లో గురువారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. చిల్లర వ్యాపారస్తులను, దుఖణాదారులను, ఉపాధి కూలీలను కలిసి మాట్లాడారు. కార్పొరేట్ వ్యాపార సంస్థలు, రంగాలు వల్ల చిల్లర వ్యాపారాలు నిర్వీర్యమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిఒక్కరికీ సంక్షేమ పాలన అందించే కాంగ్రెస్ పార్టీనే ప్రజలు ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఈయనతో పాటు కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జాతీయ సహాయ కార్యదర్శి బమ్మిడి గంగాధర్, పేడాడ సూర్యనారాయణ, వెంకటరావు, పివిఎస్ సరోజినీ, డొప్ప వెంకటరావు, విశ్వేశ్వరరావు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టిడిపితోనే సంక్షేమం

ప్రజాశక్తి- సోంపేట

మండలలోని కొర్లాం, సంధి కొత్తూరు, జి.డి.పుట్టుగా, బసవకొత్తూరు, మాకన్నపురం, శారదపురం, బేసిరామచంద్రపురం, బుసభద్ర, సుంకిడి గ్రామాల్లో గురువారం ఎమ్మెల్యే అశోక్ గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అభిమానులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని ప్రజల నుంచి ఆయనకు విశేష స్పందన లభించింది. టిడిపితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలంతా సైకిల్ గుర్తుపై ఓటు వేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్

టిడిపిలో చేరిన వారితో రవికుమార్

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి- పొందూరు

పొందూరు టిడిపి కార్యాలయం ఆవరణలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బిసి ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు బొడ్డేపల్లి దామోదరరావు గురువారం ఆమదాలవలస నియోజకవర్గం టిడిపి అభ్యర్థి కూన రవికుమార్ సమక్షంలో టిడిపిలో చేరారు. ఈయనతో పాటు పలు గ్రామాలకు చెందిన సుమారు 50 కుటుంబాలు టిడిపిలో చేరారు. వీరికి రవికుమార్ టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా దామోదరరావు మాట్లాడుతూ బిసిలకు గౌరవం, గుర్తింపు టిడిపితోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు చిగిలిపల్లి రామ్మోహన్, ఉపాధ్యక్షుడు బాడాన శేషగిరినాయుడు, టిడిపి నాయకులు అప్పలనాయుడు పాల్గొన్నారు.

పోస్టర్లు పంపిణీ చేసి ఓట్లను అభ్యర్థిస్తున్న గోవిందరావు

సంక్షేమాభివృద్ధి జగన్‌తోనే సాధ్యం

ఆమదాలవలస : సంక్షేమాభివృద్ధి జగన్‌తోనే సాధ్యమని వైసిపి నాయకుడు కోట గోవిందరావు అన్నారు. గురు వారం మండలంలోని రామచంద్రాపురం, కొరపాంలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి పోస్టర్లు పంపిణీ చేసి రానున్న ఎన్నికల్లో శాసనసభకు పోటీ చేస్తున్న తమ్మినేని సీతారాం, లోక్ సభకు పోటీ చేస్తున్న పేరాడ తిలక్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. అనంతరం మాట్లాడుతూ సిఎం జగన్మోహన్ రెడ్డి విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమ రంగాలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చి పేదల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. గడచిన ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తూచా తప్పకుండా అమలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందని కొనియాడారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి సంక్షేమాన్ని మన రాష్ట్రంలోనే అమలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చల్లా సింహాచలం, కర్నేన గణపతి, కృష్ణ, మల్లేశ్వరరావు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

వైసిపి అభ్యర్థుల విజయానికి కృషి

ఇచ్ఛాపురం: రానున్న ఎన్నికల్లో వైసిసి అభ్యర్థుల విజయానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని క్రిస్టియన్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రత్తి అన్వేష్ కోరారు. మండలంలోని ఈదుపురంలో పాస్టర్ ఫెలోషిప్, విశ్వాసులతో గురువారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో బిషప్ అబ్రహం, బిషప్ సుందర్ సింగ్, బిషప్ డానియల్, పాస్టర్ ఏలీయా, సుందరరాజు, ప్రభు దాసు, భీమ్మొ, ప్రకాష్, షాలెం పాల్గొన్నారు.

మరోసారి అవకాశం ఇవ్వాలి

సోంపేట: మండలంలోని జింకిభద్ర, బెంకిలీ పంచాయతీల్లో ఎంపిపి నిమ్మన దాసు ఆధ్వర్యాన గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వీధుల్లో తిరుగుతూ సిఎం జగన్ ప్రకటించిన మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాలు అమలు కావాలంటే మళ్లీ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్‌కు టిడిపిని గెలిపించాలి

ప్రజాశక్తి- పొందూరు

రాష్ట్ర ప్రజల భవిష్యత్‌కు కూటమి ప్రభుత్వాన్ని గెలిపించుకోవాల్సిన అవసరం ప్రతిఒక్కరిపై ఉందని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కూన రవికుమార్ అన్నారు. మండలంలోని యాగాటిపేట, లుట్టపేట, ఎస్‌ఆర్‌ఎన్ కాలనీ, గూనానపేట, కింతలి, కనిమెట్ట గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్డుషో నిర్వహించారు. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను వైసిపి ప్రభుత్వం నాశనం చేసిందని, అన్ని వర్గాల యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకుండా వారి జీవితాలను సర్వనాశనం చేసిందన్నారు. ఒక్కఛాన్స్ అంటూ గద్దెనెక్కి అరాచక పాలనను సాగించిందని పేర్కొన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిని గద్దెదించే సమయం, అవకాశం వచ్చిందని వారిని ఇంటికి సాగనంపాలని ఓటర్లను ఆయన కోరారు. ప్రతిఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు చిగిలిపల్లి రామ్మోహన్, ఉపాధ్యక్షుడు బాడాన శేషగిరినాయుడు, జిల్లా

స్థానికులతో మాట్లాడుతున్న రవికుమార్

తెలుగు యువత కార్యదర్శి బలగ శంకర భాస్కరరావు, జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి కొంచాడ చిన్నం నాయుడు, టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు గాడు నారాయణరావు, టిడిపి నాయకులు యం.తవిటినాయుడు, అప్పల నారాయణమ్మ, పైడి రాంప్రసాద్, కూటికుప్పల హనుమంతురావు, అన్నెపు శ్రీనివాసరావు, అన్నెపు రాము, దుంపల సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

వైసిపితోనే శిష్టకరణాల అభ్యున్నతి

మాట్లాడుతున్న అనూష

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

రాష్ట్రంలో శిష్టకరణాల అభ్యున్నతి వైఎస్ కుటుంబం వల్లే సాధ్యమైందని, గతంలో బిసిల జాబితాలో రాజశేఖరరెడ్డి చేరిస్తే, కార్పోరేషన్ ఏర్పాటు చేసి అండగా వైసిపి ప్రభుత్వం, సిఎం జగన్మోహనరెడ్డి నిలిచారని శిష్టకరణ కార్పొరేషన్ చైర్మన్ కంటి మహంతి అనూష తెలిపారు. గురువారం నగరంలోని ప్రైవేట్ హోటల్‌లో విలేకరులతో మాట్లాడారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి విశాఖపట్నం రాజధానితోనే సాధ్యమన్నారు. శిష్టకరణాలంతా వైసిపి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు. ఐదేళ్లకోసారి కనిపించి కల్లబొల్లి కబుర్లు చెప్పే నేతలను నమ్మవద్దని ఆమె హితవు పలికారు. 2019 నుంచి ఐదేళ్లపాటు నిర్విరామంగా జగన్ సంక్షేమ పథకాలను అందించారన్నారు. ఈ సమావేశంలో కార్పొరేషన్ డైరక్టర్లు సదాశివుని కృష్ణ, ఉరిటి అప్పారావు, వి.అరుణ కుమారి, సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్‌ఎంకె మహంతి, ఆలిండియా అధ్యక్షులు కె బెనర్జీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు శివం జ్యోతిపట్నాయిక్, వైసిపి సోషల్ మీడియా కన్వీనర్ రావులపల్లి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మరింత అభివృద్ధి చేస్తాం

ప్రజాశక్తి- పోలాకి

మండలంలోని సుసరాం గ్రామాన్ని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అభివృద్ధి చేశారని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించారని బిసి సెల్ రాష్ట్ర జోనల్ ఇన్‌ఛార్జి డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య పేర్కొన్నారు. మండలంలోని సుసరాంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తారని హామీనిచ్చారు. ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్‌ను, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌లను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి

ప్రచారం చేస్తున్న కృష్ణచైతన్య

ముద్దాడ భైరాగినాయుడు, ఎఎంసి చైర్మన్ దుంపల భాస్కరరావు, పార్టీ అధ్యక్షుడు కణితి కృష్ణారావు, జెసిఎస్ కన్వీనర్ కణితి సత్తిబాబు పాల్గొన్నారు.

టిడిపి నాయకుల ప్రచారం

ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి- మెళియాపుట్టి

మండలంలోని వెంకటాపురం పంచాయతీలో మాజీ ఎంపిపి సలాన మోహనరావు ఆధ్వర్యాన టిడిపి నాయకులు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో టిడిపి మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే సిఎంగా చంద్రబాబునాయుడును గెలిపించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థిగా మామిడి గోవిందరావులను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి బి.దినకర్, సలాన వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

మహిళలకు సముచిత స్థానం

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

టిడిపి హయాంలోనే మహిళలకు సముచిత స్థానం కల్పించారని నియోజకవర్గ మహిళా అధ్యక్షులు పుచ్చ శోభారాణి అన్నారు. మండలంలోని అమలపాడు, సైనూరు పంచాయతీల్లో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు గౌతు శిరీషకు మద్దతుగా గురువారం ఎన్నిక ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. అవినీతికి తావులేని పాలన గౌతు కుటుంబం అందించిందని గుర్తు చేశారు. అరాచకానికి, అవినీతికి అవకాశం లేని పాలన కోసం గౌతు శిరీషకు మద్దతు ఇచ్చి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మండల విప్ కర్ని ఢిల్లేశ్వరి, గొరకల లయ, కర్ని సంధ్య, చింత కీర్తి, గొర్లె ఆరుద్ర, గర్తం జ్యోతి, డొక్కరి పుష్పలత, కీలు నిరోషా పాల్గొన్నారు.

అచ్చెన్న దృష్టికి కురుడు సమస్యలు

కోటబొమ్మాళి: మండలంలోని కురుడు పంచాయతీలోని పలు సమస్యలు పరిష్కరించాలని అదే పంచాయతీకి చెందిన టిడిపి నాయకులు నాళ్ల అదినారాయణ (చిన్ని) కోరారు. ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడును గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. తెలగ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, సాగు, తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కురుడు సమస్యలు పరిష్కరిస్తానని అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు.

పశువులకు టీకాలు

మెళియాపుట్టి: మండలంలో రంకిని, కొత్తపేట గ్రామాల్లో బ్రేడ్స్ ఆధ్వర్యాన నాబార్డు జీవా ప్రాజెక్టు సహాయంతో పాతపట్నం పశువైద్య సిబ్బంది గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ మేరకు వైద్యాధికారి మోహనరావు 60 పశువులకు, 80 మేకలకు ఉచితంగా మందులు, టీకాలు వేశారు. బ్రేడ్స్ కో-ఆర్డినేటర్ జె.వి.రమణ పాల్గొన్నారు.

స్ట్రాంగ్‌రూమ్ పరిశీలిస్తున్న కలెక్టర్ తదితరులు

స్ట్రాంగ్‌రూమ్ పరిశీలన

ప్రజాశక్తి- ఎచ్చెర్ల

మండలంలోని చిలకపాలెంలో గల శివానీ ఇంజినీరింగ్ కళాశాలలో ఇవిఎంలు, ఇతర ఎన్నికల సామగ్రి డిపాజిట్ చేసే రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్‌రూమ్‌ల భద్రతా ఏర్పాట్లను ఎన్నికల పరిశీలకులు శేఖర్ విద్యార్థి, పోలీసు ఎన్నికల పరిశీలకులు దిగంబర్ ప్రదాన్, కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్, ఎస్‌పి జి.ఆర్ రాధిక గురువారం పరిశీలించారు. రిసెప్షన్, స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాహనాల రూట్‌మ్యాపు, వాహనాలపార్కింగ్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పన తదితర అంశాలపై చర్చించారు. ఎటువంటి లోపాలు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తమీమా అన్సారియా, అసిస్టెంట్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ఎఎస్‌పి ప్రేమకాజల్, రెవెన్యూ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.
పరిశీలిస్తున్న అధికారులు

మామా అల్లుళ్లకు బుద్ధి చెప్పాలి

ప్రజాశక్తి- బూర్జ

రహస్యంగా కుమ్మక్కై పోటీకి దిగిన నాయకులకు ఓటర్లే తగిన బుద్ధి చెప్పాలని ఆమదాలవలస నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి సువ్వారి గాంధీ సోదరుడు సువ్వారి సత్యనారాయణ అన్నారు. గురువారం మండలంలోని పెద్దపేట, మదనాపురం, జగన్నాథపురం తదితర గ్రామాల్లో గాంధీకి మద్దతుగా విస్తృత ప్రచారం చేశారు. గత ప్రభుత్వాల హయాంలో నియోజకవర్గం ఎటువంటి అభివృద్ధికి నోచుకోదన్నారు. ప్రజలు వీరి దుష్ట ఆలోచనలను తెలుసుకొని అభివృద్ధి చేసే నాయకుడికి పట్టం కట్టవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కల్లబొల్లి మాటలకు, హామీలను నమ్మి మోసపోవద్దని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రజల వెంటే ఉంటూ ప్రజల కోసం ప్రభుత్వంతో పోరాటం చేస్తున్న గాంధీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆదినారాయణ, మున్నా, ప్రసాదరావు, గిరి తదితరులు పాల్గొన్నారు.

టిడిపితోనే సంక్షేమం

ప్రజాశక్తి- ఆమదాలవలస

చంద్రబాబు నాయుడుతోనే మహిళా సంక్షేమం సాధ్యమని పొందూరు మాజీ ఎంపిపి కూన ప్రమీల అన్నారు. గురువారం పట్టణంలోని 18వ వార్డు పరిధిలోని కంద్రపేట, 8వ వార్డులోని మేదరవీధి, గేటు తదితర ప్రాంతాల్లో ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ వైసిపి హయాంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో శాసన సభ్యుడిగా పోటీ చేస్తున్న కూన రవికుమార్, లోక్‌సభకు పోటీ చేస్తున్న కింజరాపు రామ్మోహన్ నాయుడులకు సైకిల్ గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తమ్మినేని గీత, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కూన వెంకట రాజ్యలక్ష్మి, మాజీ కౌన్సిలర్ గుడ్ల రాజ్యలక్ష్మి, బోయిన సునీత, సంపదరావు మురళి, కూన భానోజీరావు, ధవళ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

This may be published in Newspapers and TV from the day following the last date for withdrawal of candidature and upto two days before the date of poll

FORMAT C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon 'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate : **Sri.GONDU SANKARA RAO**
Name of political party : **TELUGUDESAM**
(Independent candidates should write "Independent" here)
Name of Election : **Andhra Pradesh Legislative Assembly**
*Name of Constituency : **Srikakulam Assembly Constituency**

I **GONDU SANKARA RAO** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl.No.	Name of the Court	Case No. and Dated	Status of Cases(s)	Status of Section(s) of Acts concerned and dated case(s) and brief description of offence(s)
1.	Not applicable	Cr.No.74/2024, dt.01-04-2024 II Town PS, Srikakulam, Srikakulam District	Under investigation	U/S.188 of IPC Making Alligation to Violation of Rules
2.	Not applicable	Cr.No.46/2024 dt.06-02-2024, Thullur PS, Guntur District	Under investigation	U/S.341, 188,143, r/w.149 of IPC, Making Alligation to cognizable offence to create law & order Problem and vaiolation of Rules
3.	Not applicable	Cr.No.266/2022, SrikakulamRural P.S. Srikakulam District	Case was Disposed on the same Day	U/S.151 of Cr.PC Prevention of Committing any cognizable offence, action droped
4.	Not applicable	Cr.No.270/2022, Srikakulam Rural P.S. Srikakulam District	Case was Disposed on the same Day	U/S.151 of Cr.PC Prevention of Committing any cognizable offence, action droped
5.	Not applicable	Cr.No.355/2023, Srikakulam Rural P.S. Srikakulam District	Case was Disposed on the same Day	U/S.151 of Cr.PC Prevention of Committing any cognizable offence, action droped
6.	Not applicable	Cr.No.305/2023, Srikakulam I Town P.S Srikakulam District	Case was Disposed on the Same Day	U/S.151 of Cr.PC Prevention of Committing any cognizable offence, action droped
7.	Not Applicable	Cr. No.458/2022, dt. 29.11.2022 Alipiri P.S, Tirupathi District.	Under Investigation	U/S.341,188,r/w 34 of IPC Making Alligation to violation of Rules

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court Case No.	Description of offence(s) & punishment imposed		Maximum Punishment imposed
Not applicable	Not applicable	Not applicable	Not applicable	Not applicable

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అశోక్

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి- కవిటి

టిడిపితోనే సామాజిక న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. మండలంలోని నెలవంక పంచాయతీకి చెందిన వాలంటీర్లు బిసాయ్ మేఘనాథం, టెంక మాధవ్, వడ్డిపుట్టుగ గ్రామానికి చెందిన బెంతు ఒరియాలు నీలాద్రి బిసాయి, నిరంజన్ బిసాయి, రామకృష్ణ బిసాయి, నెలవంక గ్రామానికి చెందిన పైల మోహనరావు, దుర్గమ్మపుట్టుగ నుంచి విశ్రాంత సైనికుడు దేవదాసురెడ్డి గురువారం వైసిపిని వీడి టిడిపిలో చేరారు. ఎమ్మెల్యే అశోక్ వీరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ టిడిపి ఎప్పుడూ సమ న్యాయం పాటిస్తూ అన్ని తరగతులకు న్యాయం చేస్తుందని అన్నారు. అలాగే గత పదేళ్లుగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడానని, భవిష్యత్‌లోనూ ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకుడు దాసరి రాజు, టిడిపి నాయకులు పుల్లట సంతోష్, హరికృష్ణ బిసాయి, తట్ట హేమదాసు, బాలరాజు పాల్గొన్నారు.

జెవివి పోస్టర్ ఆవిష్కరణ

టెక్కలి : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే నాయకులను ఓటర్లు ప్రశ్నించే విధానాన్ని అవలంబించుకోవాలని జనవిజ్ఞాన వేదిక అధ్యక్ష, కార్యదర్శులు కుప్పిలి కామేశ్వరరావు, గొంటి గిరిధర్‌లు పిలుపునిచ్చారు. ఈ మేరకు టెక్కలిలోని గురువారం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల్లో రాజకీయ పార్టీల అభ్యర్థులను సమస్యలపై ప్రశ్నించాలన్నారు. కనీస సౌకర్యాలు కల్పన, వైద్యం అందివ్వడం, శాస్త్రీయమైన విజ్ఞానం, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అభ్యర్థులను కోరాలని అన్నారు. ఓటర్లు ఆలోచించాలని సూచించారు.

రాష్ట్రమంతా టెక్కలి వైపే చూపు

ప్రజాశక్తి- నౌపడ

గజమాలతో సత్కరిస్తున్న నాయకులు

రాష్ట్రమంతా టెక్కలి వైపు చూసేలా టెక్కలి నియోజకవర్గం నలు దిశలా అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సంతబొమ్మాళి మండలం మర్రిపాడు, నౌపడ, యామాలపేట, హనుమంతు నాయుడుపేట, ఆకాశల ఖవరం, వడ్డితాండ్ర పంచాయతీల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు పలు హామీలు ఇచ్చారు. సాగునీటిని, తాగునీటికి సరఫరాకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, డ్రెయినేజీ బాగు చేస్తామన్నారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా రామ్మోహన్ నాయుడు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం టిడిపి నాయకులు గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వైసిపి కార్యకర్తలు ఆయన సమక్షంలో చేరడంతో కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

బ్రాహ్మణతర్లాలో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి- పలాస

మండలంలోని బ్రాహ్మణతర్లాలో టిడిపి నాయకులు గురువారం ఇంటింటా ఎన్నికల ప్రచారం గురువారం చేపట్టారు. పలాస ఎమ్మెల్యే అభ్యర్థిగా గౌతు శిరీష, ఎంపీ అభ్యర్థిగా రామ్మోహన్ నాయుడును సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వడ్డి యాదగిరి, ఆళ్ల వెంకటరావు, రఘుపాత్రుని సుధాకర్, బమ్మిడి ఆనంద్, ఆళ్ల కృష్ణారావు, ఎర్ర వెంకట్, కొవ్వూరు ఢిల్లీ, వడ్డి ఢిల్లీ, తుంగాన సింహాచలం, పొందర సింహాచలం, గిరికి కృష్ణారావు, ఆళ్ల సోమేష్, మంగళ రామారావు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

శ్రీనివాసరావును గెలిపించాలి

ప్రజాశక్తి- నందిగాం

బిఎస్‌పి టెక్కలి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాసరావును గెలిపించాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు బోకర నారాయణరావు ఓటర్లను కోరారు. మండలంలోని దేవళభద్ర, జల్లపల్లి, నర్సిపురం, నందిగాం గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పోస్టర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఎం జగన్ పాలనలో అభివృద్ధి కుంటిపడిందన్నారు. ఎస్‌సి, ఎస్‌టి కార్పొషన్ల నిధులు దారి మళ్లించారని అన్నారు. ఐటిడిఎ లేకుండా చేశారని అన్నారు. ఎస్‌సి, ఎస్‌టిలకు సంబంధించి 28 పథకాలను రద్దు చేశారని అన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రత్యేక హోదా, రైల్వే జోన్ ఇవ్వలేదని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, స్టీల్ ప్లాంట్‌ను నిర్వీర్యం చేసిందని అన్నారు. అందుకు వైసిపి, ఎన్‌డిఎ కూటమి అభ్యర్థులను ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు బర్రు వినోద్, దేవాది సూర్యనారాయణ, ప్రసాద్, అప్పారావు, జ్యోతి, రమ్య, మానస పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు

ప్రజాశక్తి- పలాస

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని కాశీబుగ్గ డిఎస్‌పి పి.నాగేశ్వరరెడ్డి అన్నారు. మున్సిపాలిటీలోని చినబడాంలో గురువారం గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలింగ్ జరిగే సమయంలో గొడవలు పడవద్దన్నారు. ప్రశాంతంగా పోలింగ్ కేంద్రాలకు వెళ్లి మీ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. పోలింగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

వజ్రపుకొత్తూరు : ప్రశాంతంగా ఎన్నికలు జరగడానికి సహకరించాలని ఎస్‌ఐ సిహెచ్. రామారావు కోరారు. మండలంలోని నువ్వలరేవు, బెండి గ్రామాల్లో కేంద్ర పోలీసు బలగాలతో కవాతు నిర్వహించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రశాంత ఎన్నికలకు యువత

పలాస : అవగాహన కల్పిస్తున్న డిఎస్‌పి నాగేశ్వర్‌రెడ్డి

సహకారం అవసరం అన్నారు.

కవిటి : ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలని ఎస్‌ఐ కె.రాము కోరారు. మండలంలోని నెలవంకలో గురువారం స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. అదే సమయంలో వివాదాలకు దూరంగా ఉండాలని సూచించారు.

ఇచ్ఛాపురం : ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరించాలని రూరల్ ఎస్‌ఐ లక్ష్మణరావు కోరారు. మండలంలోని తేలుకుంచిలో అవగాహన కల్పించారు. అనవసరపు గొడవలతో, తగాదాలతో శాంతిభద్రతలకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వైసిపితోనే సంక్షేమం

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

టిడిపి కూటమికి ఓటు వేస్తే అధికారంలోకి వస్తే... టిడిపి సానుభూతి పరులకే సంక్షేమ పథకాలు అందుతాయని, అలాంటి వారికి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని టెక్కలి నియోజకవర్గ వైసిపి అసెంబ్లీ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ కోరారు. మండలంలోని చీపుర్లపాడు, ఊడికలపాడు, గంగుపేట, కస్తూరిపాడు, జర్జంగి, అక్కయ్యవలస, కొత్తపేట, పాకివలస, కన్నేవలస, తర్లిపేట గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తే మేము చెప్పినవారికే పింఛన్, రేషన్ కార్డు, సంక్షేమ పథకాలు అంటూ నేతలు బహిరంగ ప్రకటనలు చేస్తారని అన్నారు. అలాంటి పరిస్థితిని తిరిగి తెచ్చుకోవద్దన్నారు. జగనన్న పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించారని అన్నారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యేగా నాకు, ఎంపీగా పేరాడ తిలక్‌కు ప్రజలు ఈ సారి అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు, వైస్ ఎంపిపిలు దుక్క రోజా పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న దువ్వాడ శ్రీనివాస్

ఓటుహక్కుపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న డిఆర్‌డిఎ పీడీ కిరణ్‌కుమార్

ప్రజాశక్తి- పోలాకి

ప్రతిఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని డిఆర్‌డిఎ పీడీ కె.కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని దీర్ఘాశి, ఈదువలస గ్రామాల్లో మహిళా సంఘాలతో కలిసి గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటు వజ్రాయుధం లాంటిదని, ఓటు హక్కును వినియోగం వల్ల ప్రజాస్వామ్యం పరిరక్షణకు జరుగుతుందని అన్నారు. మహిళా సాధికారతకు ఓటు దోహపడుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎపిడి మురళీకృష్ణ, ఎసి కొండలరావు, ఎపిఎం జి.రాజారావు, ఎపిఒ రమణ పాల్గొన్నారు.

కవిటి: ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటుహక్కు అనేది ముఖ్యమైన అంశమని, దేశ భవిష్యత్‌తో పాటు తమ భవిష్యత్ కూడా ఓటు అనే ఆయుధంపై ఆధారపడి ఉంటుందని ఎపిఎం గోవిందరావు అన్నారు. మండలంలోని కొజ్జిరియాలో ఓటుహక్కు ప్రాధాన్యతపై అవగాహన నిర్వహించారు.

సమస్య పరిష్కారానికి కృషి

ప్రచారం చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

మండలంలోని మత్స్యకార గ్రామాల్లో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ అభ్యర్థి పోతనపల్లి కామేశ్వరరావు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం పరిస్థితి, మోడీతో జతకట్టిన వైసిపి, టిడిపి, జనసేన పార్టీల ద్వంద విధానం బట్టబయలు చేసి ఓటర్లకు వివరించారు. మైనార్టీ వ్యతిరేక పౌరసత్వ బిల్లు, ఆదివాసులకు భూములపై అప్పు లేకుండా చేయటం, అటవీ హక్కుల చట్టాలు రద్దు చేసి మెజార్టీ భారత ప్రజలు సృష్టించిన సంపదను కార్పొరేట్లకు ధారాతత్వం చేసి భారత ప్రజలను శ్రామికులను కార్మికులను భిక్షగాలుగా తయారు చేశారని ఆరోపించారు. పోరాటాల మద్దతు కోసం ప్రజలంతా సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ అభ్యర్థికి ఓటు వేయమని అభ్యర్థించారు. కార్యక్రమంలో పోతనపల్లి సుందరమ్మ, తామడ వరలక్ష్మి, గేదెల సుధ, తామడ దాలమ్మ, జగన్, మద్దెల రాజారావు, తామాడ సన్యాసిరావు, కుత్తుం దృశ్యంతో, దున్న శ్రీను, మద్దెల కైలాస్ పాల్గొన్నారు.

కార్పొరేట్ కబంధహస్తాల్లో దేశం

ప్రజాశక్తి- కవిటి

కార్పొరేట్ కబంధహస్తాల్లో దేశం చిక్కుకుందని, దాన్నుంచి కాపాడే బాధ్యత ప్రతిఒక్క పౌరుడుపైనా ఉందని ఎంపీగా పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి బేత వివేకానంద మహారాజ్ అన్నారు. టెక్కలి గ్రామానికి చెందిన వివేకానంద మహారాజ్ కవిటి మండలంలో గురువారం ఎన్నికల ప్రచారం చేశారు. హంగు, ఆర్భాటాలు లేకుండా సాగిన ఆయన ప్రచారం స్థానికులను ఆలోచింపజేసింది. ముఖ్యంగా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ, రైల్వే జోన్ వంటి అంశాల్లో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తోందని ఆరోపించారు. రోజురోజుకూ దేశంలో నిరుద్యోగం పెరిగిపోతోందని, ధరలు ఆకాశాన్ని తాగుతున్నాయని, మధ్య తరగతి బతుకులు చితికిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు ప్రతిఒక్క పౌరుడూ ఒక సైనికుడై పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ప్రతిఒక్కరూ తమ అమూల్యమైన ఓటు అగ్గిపెట్టి గుర్తుపై వేసి తనను గెలిపించాలని కోరారు.

FORMAT C-1

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate : **PEDADA PARAMESWARA RAO**
Ijjavaram village, Naupada r.s post,
Santhabommali mandal,
Srikakulam district.

Name of political party: **INDIAN NATIONAL CONGRESS**
(Independent candidates should write "Independent" here)

Name of Election: **Lok Sabha Elections 2024**

Name of Constituency: **02 - Srikakulam**

I **PEDADA PARAMESWARA RAO** (name of candidate), acandidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

SI.No	Name of Court	Case No and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
	CC 190/2018, JFCM Court, Kothavalasa, Vizianagaram District.	FIR NO 257/2013, Dated 08.10.2013.	Discharge petition before the Hon'ble Highcourt, A.P, is under pending.	U/s 420, 465, 468, 471 R/W 34 IPC. The candidate's name had been shown as A2 in the above case since he is the owner of the house in which the offence is allegedly committed by an anonymous offender which is punishable under the aforementioned sections.

*In the case of election to Council of States or election to Legislative Council by MPs, mention the election concerned inplace of name of constituency.

PEDADA PARAMESWARA RAO

INDIAN NATIONAL CONGRESS PARTY CONTESTING CANDIDATE, NO.02, SRIKAKULAM LOK SABHA ELECTION-2024

ఓటు విలువ తెలుసుకుందాం పాట ఆవిష్కరణ

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఓటర్లలో చైతన్యం తీసుకురావడానికి సామాజిక బాధ్యతతో నగిరి కరుణాకర్ రాసిన గీతాన్ని ఎన్‌జిఒ సంఘం పలాస డివిజన్ అధ్యక్షులు బోనెల గోపాల్ పాడారు. ఓటు విలువల తెలుసుకుందాం. అంటూ సాగిన ఈ గీతాన్ని గురువారం నగరంలోని ఎపి ఎన్‌జిఒ హోంలో ఎపి ఎన్‌జిఒ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌదరి పురుషోత్తం నాయుడు, జిల్లా అధ్యక్షులు హనుమంతు సాయిరాంలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పురుషోత్తం నాయుడు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో అతిపెద్ద పండగ ఎన్నికలని, ఐదేళ్ల కొకసారి వచ్చే ఈఎన్నికల్లో ఓటుహక్కును ప్రజలు తప్పక వినియోగించుకోవాలని కోరారు. ప్రజలను మేల్కొపుతూ గోపాల్ పాడిన పాట ఆలోచింప జేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సాయిరాం మాట్లాడుతూ సామాన్యుడి చేతిలో పదునైన ఆయుధం ఓటుహక్కు అని, ఈ హక్కును తప్పక వినియోగించుకోవాలని సూచించారు.

పాటను ఆవిష్కరిస్తున్న పురుషోత్తం నాయుడు

కార్యక్రమంలో ఎన్‌జిఒ సంఘం నాయకులు కంట జయరామ్, బొత్స శ్రీనివాసరావు, రాజ్ కుమార్, చింతాడ రాజేష్, అజయ్, ఎర్రం నాయుడు, శ్రీరాములు ,పలాస గ్రీన్ ఆర్మీ సభ్యులు నగిరి కరుణాకర్, పవన్ కందికుప్ప, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ప్రలోభాలకు గురికావద్దు

ప్రచారం చేస్తున్న గొండు స్వాతి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలన్న ఆలోచనతో పెద్దఎత్తున వైసిపి నాయకులు ప్రలోభాలకు గురిచేస్తున్నారని, వారి ప్రలోభాలకు గురి కాకుండా ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి గొండు స్వాతి పిలుపునిచ్చారు. గార మండలం శ్రీకూర్మంలో ఎం. ప్రభాకరరావు, వి.ఎస్.గిరి, కైబాడి రాజు, గోర సురేష్, కోరాడ వెంకటరావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ప్రజాగళం, బాబు సూపర్ సిక్స్ పథకాల ప్రచార కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి గొండు స్వాతి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను, మేనిఫెస్టోను వివరించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో అగ్రస్థానంలో నిలపాలని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చొరవతో మోడితో జోడి కట్టారన్నారు. ఎన్‌డిఎ కూటమిని ఆదరించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు రామ్మోహన్ నాయుడు, గొండు శంకర్‌లను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపితోనే సంక్షేమం సాధ్యం

ప్రజాశక్తి- పొందూరు

సిఎం జగన్‌మోహన్‌రెడ్డి వైసిపి ప్రభుత్వంతోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని స్పీకర్, వైసిపి అభ్యర్థి తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని లోలుగు, రెడ్డిపేట, దల్లిపేట, తానెం, బాణాం గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి సంక్షేమం అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డిదేనన్నారు. మళ్లీ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైసిపి ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. ప్రతిఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి అఖండ విజయాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి లోలుగు కాంతారావు, ఎంపిపి కిల్లి ఉషారాణి, వైసిపి మండల అధ్యక్షుడు పప్పల రమేష్ కుమార్, పిఎసిఎస్ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి, ఎఎంసి చైర్మన్ బాడాన సునీల్‌కుమార్, మేజర్ పంచాయతీ సర్పంచ్ రేగిడి లక్ష్మి, సర్పంచ్‌లు కంబావు నీలవేణి, మాజీ సర్పంచ్ పెద్దింటి రవిబాబు, వైసిపి రాష్ట్ర మహిళా విభాగం సంయుక్త కార్యదర్శి రమణమ్మ పాల్గొన్నారు.

ఆమదాలవలస: రాష్ట్ర అభివృద్ధి జగన్‌తోనే సాధ్యమని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు.

ప్రచారం చేస్తున్న తమ్మినేని సీతారాం

పురపాలక సంఘంలోని కుద్దిరాం, పాత ఆమదాలవలస గేటు, బిఆర్ నగర్ ప్రాంతాల్లో ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి రానున్న ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి ఓటువేసి మరొక్క అవకాశం ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు బొడ్డేపల్లి రమేష్ కుమార్, అజంతా కుమారి, అల్లంశెట్టి ఉమా మహేశ్వరరావు, పొదిలాపు తిరుపతి, సాధు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ధర్మానతోనే నియోజకవర్గ అభివృద్ధి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

శ్రీకాకుళం నియోజకవర్గం అభివృద్ధి చెందిందంటే మంత్రి ధర్మానతోనేనని, ఆయనను మరోమారు విజయాన్ని అందించాలని ధర్మాన తనయుడు, వైసిపి నాయకులు ధర్మాన రామ్ మనోహర్ నాయుడు పిలుపునిచ్చారు. గురువారం నగరంలోని హయాతినగరం అసిరితల్లి ఆలయం వద్ద కళింగ కోమటి సంఘం ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పొట్నూరు సీతారాం గుప్త అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో సచివాలయ, వాలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చి ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించారన్నారు. రాజకీయ కక్షలకు తావు లేకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించామన్నారు. నగరంలో నాగావళి నదిపై వంతెనలు, రక్షిత మంచినీటి పథకాలు, రిమ్స్ వైద్య కళాశాల, 80 అడుగుల రోడ్డు అభివృద్ధి, నగరంలో రోడ్ల విస్తరణ, పొట్టి శ్రీరాములు మార్కెట్ వంటి శాశ్వతమైన అభివృద్ధి చేసింది ధర్మాన ప్రసాదరావు అని గుర్తు చేశారు. 80 అడుగుల రోడ్డు ధర్మాన అభివృద్ధి చేస్తే ఆ రోడ్డులో ఎంపీ రామ్మోహన్ నాయుడు సొంతిళ్లు నిర్మించు కున్నారన్నారు. అభివృద్ధి కావాలంటే ధర్మానను గెలిపించుకోవాలన్నారు. సమావేశంలో కళింగ కోమటి కార్పొరేషన్ చైర్మన్ అందవరపు సూరిబాబు, సంఘ రాష్ట్ర అధ్యక్షులు కోణార్క్ శ్రీను, ఉన్న నాగరాజు, చీమల తారకేశ్వరరావు, అప్పన్న, అంధవరపు శ్రీను, పాల్గొన్నారు. అంతకు ముందు పాలకొండ రోడ్డు, 80 అడుగుల రోడ్డులో వాకర్స్, కొనుగోలు దార్లతో ఆయన మాట్లాడారు.

మాట్లాడుతున్న రామ్‌మనోహర్ నాయుడు

మాట్లాడుతున్న తెలుగుశక్తి రాష్ట్ర అధ్యక్షులు రామ్

రాష్ట్ర పునర్నిర్మాణానికి తోడ్పడాలి

ప్రజాశక్తి- ఆమదాలవలస

రాష్ట్ర పున: నిర్మాణానికి ప్రతిఒక్కరు తోడ్పడాలని తెలుగుశక్తి రాష్ట్ర అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. గురువారం పట్టణంలో టిడిపి కార్యాలయంలో మాట్లాడుతూ కుటుంబానికి న్యాయం చేయని వాడు రాష్ట్ర ప్రజలకు ఏమి న్యాయం చేస్తాడన్నారు. రాష్ట్ర ప్రజలపై భారాలు వేసి వారిని కూడా రోడ్డు పాలు చేసారన్నారు. సొంత బాబాయ్‌ను హత్యచేసి ఐదేళ్లు కావస్తున్నప్పటికీ నేటికి నిందితులను పట్టుకోవడంలో విఫలమ య్యారన్నారు. సొంత చెల్లి షర్మిల మరో చెల్లి సునీత బహిరంగంగా వైసిపికి ఓటు వెయొద్దని చెబుతున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అరాచకం, అవినీతి, విధ్వంసం తప్ప అభివృద్ధి కనిపించలేదన్నారు. చంద్రబాబు నాయుడు నీతి నిజాయతీలతో కూడిన రాజకీయాలు చేసే వ్యక్తని, పేద ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి నిత్యం తపించే వ్యక్తన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సనపల ఢిల్లేశ్వరరావు, ఎన్ని శ్రీదేవి, బొల్లినేని వెంకటేశ్వరరావు, డాక్టర్ నికంజ్ పాల్గొన్నారు.

వేతన ఒప్పందం అమలు చేయాలి

ప్రజాశక్తి- రణస్థలం

మెరుగైన వేతన ఒప్పందం అమలు చేయాలని ఎపిటోరియా ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ కార్మికులు కాంట్రాక్టు కార్మికులు కోరారు. కాంట్రాక్టర్లు, కార్మిక ప్రతినిధులు పూర్తయిన వేతన ఒప్పందాన్ని ప్రస్తావిస్తూ త్వరగా మెరుగైన నూతన ఒప్పందం చేయాలని కోరారు. గురువారం జరిగిన సమావేశంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కార్పొరేట్ హెచ్ఆర్ యు.ఎన్.బి. రాజు మాట్లాడుతూ గతంలోకంటే ప్రస్తుతం కార్మికుల స్థితిగతులు మెరుగు పడ్డాయ న్నారు. స్థానికంగా ఉన్న అనేక అంశాలను బేరీజు వేసి తద్వారా మెరుగైన ఒప్పందం త్వరలో పూర్తిచేస్తామన్నారు. సమావేశంలో పరిశ్రమ ప్రతినిధులు కమలాకర్ రెడ్డి, బోడి సత్యనారయణ, సుందరరావు పాల్గొన్నారు.

సువ్వారి గాంధీకి మద్దతు

ప్రజాశక్తి- ఆమదాలవలస

మండలంలోని రామచంద్రాపురంకు చెందిన పలువురు మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సువ్వారి సువర్ణ, మాజీ ఎంపిపి సువ్వారి దివ్య సమక్షంలో టిడిపి, వైసిపి నుంచి సరసమ్మ, మంగమ్మ, డిలక్ష్మి, అల్లాడ కన్నమ్మ, అల్లాడ అప్పలనర్సమ్మ, కె.మహాలక్ష్మి, రాజారావు ఆధ్వర్యంలో 50 కుటుంబాలు స్వతంత్ర అభ్యర్థి సువ్వారి గాంధీకి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సువర్ణ దివ్య మాట్లాడుతూ ఇరు పార్టీలకు చెందిన నాయకులపై నియోజకవర్గంలో ప్రజలకు ఎంత అసంతృప్తి ఉందో ఈ చేరికలే చెబుతున్నాయన్నారు. అభివృద్ధి, ఉపాధి లేకపోవడంతో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. ఒక్క ఛాన్స్ ఇచ్చి స్వతంత్ర అభ్యర్థి సువ్వారి గాంధీకి అవకాశం ఇస్తే నియోజకవర్గ రూపు రేఖలు మారుస్తామని తెలిపారు. కార్యక్రమంలో సువ్వారి అనీల్ కుమార్, గురుగుబెల్లి రాజశేఖర్, సీపాన రామస్వామి, శ్రీను, వాసు, షణ్ముఖ ఆంజనేయులు, మోహనరావు పాల్గొన్నారు.

పార్టీలో చేరిన వారితో సువర్ణ, దివ్య

మరోసారి ఆశీర్వదించండి

ప్రజాశక్తి- బూర్జ

ఎల్లప్పుడూ ప్రజలు వెంటే ఉన్నాం, ఎన్నికల్లో మనస్ఫూర్తిగా ఆశీర్వదించండని ఆమదాలవలస అభ్యర్థి తమ్మినేని సీతారాం తనయుడు, జిల్లా క్రీడల అధ్యక్షుడు తమ్మినేని చిరంజీవి నాగ్ కోరారు. గురువారం మండల లోని వైకుంఠపురం, అలికాం, హనుమయ్యపేట గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఐదేళ్ల కాలంలో నియోజకవర్గాన్ని, మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో చొరవ చూపామన్నారు. సాధ్యం కాని హామీలను నమ్మి మోసపోవద్దని పిలుపునిచ్చారు. కూటమి వల్ల రాష్ట్రానికి, నియోజకవర్గానికి జరిగే మేలు ఏమీ ఉండదన్నారు. సాధ్యం కాని హామీలను నమ్మి మోస పోవద్దని అన్నారు. టిడిపి, జనసేన, బిజెపిలతో ఎటువంటి ఫలితాలు ఉండదన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర టిట్కో డైరెక్టర్ గోవిందరావు, జెడ్‌పిటిసి రామారావు, ఎంపిపి ప్రతినిధి నాగేశ్వరరావు, వైస్ ఎంపిపిలు సూర్యారావు, కృష్ణం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న తోటయ్యదొర తదితరులు

చంద్రబాబుతోనే అభివృద్ధి

ప్రజాశక్తి- లావేరు

మాజీ సిఎం నారా చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని కూటమి అభ్యర్థులను ఓట్లువేసి గెలిపించాలని ఎచ్చెర్ల ఎఎంసి మాజీ చైర్మన్ యినపకుర్తి తోటయ్యదొర అన్నారు. గురువారం లావేరు పంచాయతీ జిజిపేట, కేసవ రాయనిపురం గ్రామాల్లో డమ్మీ ఇవిఎంలతో ఇంటింటా ప్రచారం చేశారు. ఈసందర్భంగా సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ప్రతిఒక్కరు ఎచ్చెర్ల ఎమ్మెల్యే అభ్యర్థి నడుకుదుటి ఈశ్వరరావు, విజయనగరం ఎంపి అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడుకు ఓట్లువేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జనసేన నాయకులు గురిజా శ్రీనివాసరావు, టిడిపి నాయకులు లంకలపల్లి శ్రీనువాసురావు, లంకలపల్లి సురేష్, నరేష్ ఉన్నారు.

రాష్ట్రంలో అరాచక పాలన

బూర్జ: అధికారం కోసం వైసిపి ఆశ పడాల్సిన అవసరం ప్రజలు ఇవ్వలేదని ఆమదాలవలస నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కూన రవికుమార్ అన్నారు. మండలంలో పనుకుపర్త, లక్ష్ముపురం, పిఎల్ దేవిపేట, రాజుపేట తదితర గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అనేక అరాచకాలను పాల్పడిందని ప్రజలు గ్రహించి అధికారం కోసం వైసిపి ప్రభుత్వం ఆశపడొద్దని తెలియజేస్తున్నారని ఆయన తెలిపారు. ముఖ్యంగా గ్రామాల్లో జల జీవన్ మిషన్ ద్వారా గత టిడిపి ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన సిసి రోడ్లను ప్రొక్లెయినర్లు పెట్టి మరమ్మతులకు గురిచేశారని, ఏఒక్క గ్రామంలో కూడా తాగునీరు, సాగునీరు, ఎటువంటి అభివృద్ధి పనులు చేయలేదన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ విశ్వప్రసాద్, మాజీ జెడ్‌పిటిసి ఆనెపు రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు సీతారాంబాబు నాయుడు, కొత్తకోట నాగేందర్, సూర నాయుడు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

'సూపర్ సిక్స్'పై ప్రచారం

శ్రీకాకుళం రూరల్: వైసిపి నాయకుల తీరును ఆ పార్టీ నాయకులే వ్యతిరేకిస్తున్నాయని మాజీ ఎంపిపి గొండు జగన్నాధరావు అన్నారు. మండలం బట్టేరు పంచాయతీ చిన్న బట్టేరు చెరువులను ఆయన సందర్శించారు. ఉపాధి కూలీలతో మాట్లాడుతూ బాబు సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా నవనంబాడు పంచాయతీకి చెందిన వైసిపి నాయకులు కొటివాడ నర్సింహులు, సేనాపతి వెంకటరావు టిడిపిలో చేరారు. వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించిన జగన్నాధరావు మాట్లాడుతూ ఐదేళ్లలో రాష్ట్రంలో ఒక్క అభివృద్ధి పని చేయలేని వైసిపి నేతలపై ప్రజల్లోను, పార్టీ శ్రేణుల్లోను తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు.

ప్రచారం చేస్తున్న సిపిఎం నాయకులు

ఇంటింటా సిపిఎం ప్రచారం

ప్రజాశక్తి- శ్రీకాకుళం

నగరంలోని ఇందిరానగర్ కాలనీ, గోవిందనగర్ ప్రాంతాల్లో ఇండియా వేదిక తరుపున సిపిఎం గురువారం ప్రచారం చేపట్టింది. నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి పోస్టర్లు పంపిణీ చేశారు. శ్రీకాకుళం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న అంబటి కృష్ణారావును, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేడాడ పరమేశ్వరరావును గెలిపించాలని కోరారు. ప్రచారంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భవిరి కృష్ణమూర్తి, పార్టీ నాయకులు కె.శ్రీనివాస్, ప్రభాకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీకాంత్

టిడిపి పాలనలో బ్రాహ్మణులకు అన్యాయం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

సంపన్నుల వారి ప్రయోజనాలను కాపాడడం తప్ప బ్రాహ్మణులకు ఏనాడూ చంద్రబాబు పాలనలో మేలు చేకూరలేదని రాష్ట్ర దేవాదాయ శాఖ సలహాదారు జ్వాలాపురపు శ్రీకాంత్ ఆరోపించారు. గురువారం నగరంలోని టౌన్ హాల్‌లో వైసిపి కార్యాలయంలో బ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. జగన్ పాలనలో బ్రాహ్మణులు, పురోహితుల సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలు అమలు చేసారన్నారు. ఆలయాల అభివృద్ధి, అర్చకుల సంక్షేమం వైసిపి వలనే సాధ్యమైందని చెప్పారు. సమావేశంలో జిల్లా బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు గుమ్మా నగేష్, పురోహిత బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తెన్నేటి సునీల్ శర్మ, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్లు టి.కామేశ్వరి, బలివాడ రాజేష్, జిల్లా బ్రాహ్మణ సంఘం కోశాధికారి వి.వి.యస్. ప్రకాష్, యామిజాల గాయత్రి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ముగిసిన పోస్టల్ బ్యాలెట్

ప్రజాశక్తి- ఆమదాలవలస

పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గడచిన ఆరు రోజులుగా నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ గురువారంతో ముగిసింది. ఈ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో 3156 మంది ఉద్యోగులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నట్లు రిటర్నింగ్ అధికారి ఎం. నవీన్ తెలిపారు. 6వ రోజు గురువారం 58 మంది ఉద్యోగులు ఓటుహక్కు వినియోగించుకోగా 1వ రోజు 988 మంది, రెండవ రోజు 1397 మంది, మూడవరోజు 243 మంది, నాలుగవ రోజు 245 మంది, 5వ రోజు 225 మంది ఉద్యోగులు ఓటింగ్‌లో పాల్గొన్నట్లు ఆయన తెలియజేశారు.

హైకోర్టు జడ్జి అరసవల్లి సందర్శన

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయాన్ని గురువారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి ఎ.వి.రవీంద్రబాబు కుటుంబసమేతంగా సందర్శించారు. అలాగే జిల్లా డెప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ ఎ.చంద్రశేఖరరెడ్డి కుటుంబ సభ్యులతో సందర్శించారు. వారికి ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ ఆలయ మర్యాదలతో స్వాగతించారు. స్వామివారి సేవల్లో పాల్గొన్న అనంతరం ఆలయ సీనియర్ అసిస్టెంట్ కృష్ణమాచార్యులు జ్ఞాపికలను అందజేశారు.

జెవివి పీపుల్స్ మేనిఫెస్టో విడుదల

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఆలిండియా పీపుల్స్ సైన్స్ నెట్‌వర్క్ ఆధ్వర్యాన జనవిజ్ఞాన వేదిక రాష్ట్రంలో పీపుల్స్ మేనిఫెస్టోను విడుదల చేసింది. నగరంలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో పీపుల్స్ మేనిఫెస్టోను జెవివి, ప్రజాసంఘాలు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా జెవివి రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ హాజరై మాట్లాడుతూ విద్య, ఆరోగ్యం, పర్యావరణం, శాస్త్రీయ దృక్పథం, సైన్స్ అండ్ టెక్నాలజీ, నీటివనరులు, వ్యవసాయం, ఆంధ్రప్రదేశ్ విభజన హామీల అమలు, విశాఖ ఉక్కు పరిరక్షణ తదితర అంశాలపై జనవిజ్ఞాన వేదిక పీపుల్ మేనిఫెస్టోను సిద్ధం చేసిందన్నారు. ఆర్థిక అసమానతలు, కుల, మత వివక్షత లేని విజ్ఞాన, ఆరోగ్య సమాజ నిర్మాణం కోసం ఆలిండియా పీపుల్స్ సైన్స్ నెట్‌వర్క్, జెవివి సంయుక్తంగా విడుదల చేసిన మేనిఫెస్టోను పాలకులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. శాస్త్రీయ దృక్పథ ప్రచారం కోసం రాజ్యాంగంలోని ఆర్టికల్ 51 ఎ హెచ్ అమలుకు కృషి చేయాలన్నారు. మూఢనమ్మకాల నిరోధక చట్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలన్నారు. రాజకీయ పార్టీలు పీపుల్స్ మేనిఫెస్టోను అమలు చేసేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు పూర్వ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాస్, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామమూర్తి, హెడ్మాస్టర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వి.సత్యనారాయణ, నాయకులు బోడసింగి భగేశ్వరరావు, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పూజారి హరి ప్రసన్న, ఎల్‌ఎఫ్‌ఎల్ హెడ్మాస్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బలివాడ ధనుంజయరావు, జిల్లా ఎన్‌జిసి కో-ఆర్డినేటర్ పూజారి గోవిందరావు, పోస్టల్ యూనియన్ జిల్లా కార్యదర్శి గణపతి, ఏపి మోడల్ స్కూల్స్ జిల్లా నాయకులు పప్పు రాజు, జెవివి జిల్లా కోశాధికారి వివేక్ కుమార్, జనవిజ్ఞాన వేదిక ఆడిట్ కన్వీనర్ బోగెల ఉమా మహేశ్వరరావు, సమత జిల్లా కన్వీనర్ తంగి ఎర్రమ్మ, కో-కన్వీనర్ వేదవతి, పర్యావరణ సభ కమిటీ కన్వీనర్ ఆగతముడి వాసుదేవరావు పాల్గొన్నారు.

మేనిఫెస్టోను విడుదల చేస్తున్న జెవివి, ప్రజాసంఘాల నాయకులు

ఉద్యమ నాయకులు గెలవకపోవడం ఆందోళనకరం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

చట్టసభల్లో ప్రజా ఉద్యమాలు నడిపే వామపక్ష భావజాలం ఉన్న వారికి ప్రాతినిధ్యం లేకపోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆందోళనకరమని, డబ్బు, కులం నేటి చట్టసభల్లో కునారిల్లు తుండడం వల్ల ప్రజా సమస్యలను పట్టించుకునేవారు కరువవుతున్నారని ప్రముఖ రచయిత అట్టాడ అప్పల నాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో అభ్యుదయ రచయితల సంఘం, రాష్ట్ర శాఖ ప్రచురించిన ఎన్నికల భారతం అనే కవితా సంకలనాన్ని ఆయన ఆవిష్కరించారు. ఎన్నికల పట్ల సమాజ స్పందనలను తెలియజేయడం కవులు, రచయితల బాధ్యతని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఎన్నో సాహితీ, సాంస్కృతిక సంస్థలున్నా, అరసం ఈ కర్తవ్యాన్ని నెరవేర్చడం గొప్ప విషయమన్నారు. ఎన్నికల పేరు తెన్నులలో, రాను రానూ అనేక ప్రజాస్వామిక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఓట్లు వేసిన చేతులే, ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితులు వస్తున్నాయన్నారు. పార్టీ సిద్ధాంతం, మేనిఫెస్టో మాత్రమే చూడకుండా, సామాజిక అభివృద్ధి బాధ్యతగల అభ్యర్థిని ఎన్నుకోవాలన్నారు. ప్రజా ఉద్యమ నాయకులు, ఎన్నికల్లో ప్రజా ప్రతినిధులుగా గెలవకపోవడం సమాజానికి తీరని నష్టమన్నారు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఎన్నికైన వారు, చట్టసభల్లోకి వెళ్లి, వాటి విలువలను, ప్రమాణాలను తెలుసుకోకుండా ప్రవర్తిస్తున్నారన్నారు. ప్రజాసమస్యలను పట్టించుకునేవారు కరవయ్యారన్నారు. అరసం రాష్ట్ర అధ్యక్ష వర్గ సభ్యుడు నల్లి ధర్మారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల, సాహితీ సంఘాల నాయకులు మాట్లాడారు. ప్రజా న్యాయవాది, బొడ్డేపల్లి మోహనరావు మాట్లాడుతూ, ఎన్నికల్లో ప్రజలను ప్రలోభాలు పెట్టే చర్యలు మితిమీరిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఓటు అనేది రాజ్యాంగం ఇచ్చిన హక్కు, అది పోరాడికి గల గొప్ప బాధ్యత, దాన్ని అమ్ముకానికి పెడితే, అది కేవలం సరుకు అవుతుందనే చెప్పారు. తెలుగు రచయితల వేదిక జిల్లా అధ్యక్షులు ఉత్తరావల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలను జాగృతం చేయాల్సిన బాధ్యత సాహితీ వేత్తలపై, కవులు, రచయితలపై ఉందన్నారు.. హిందీ ప్రచార పరిషత్ ఉత్తరాంధ్ర నాయకులు కోనే శ్రీధర్, కంచరాన భుజంగరావు, దాసుబాబు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అప్పలనాయుడు

వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

టిడిపి తరపున సార్వత్రిక ఎన్నికల్లో ఎంపి రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్‌లను గెలిపించాలని కోరుతూ గురువారం గార మండలంలో ప్రచార రథంపై రోడ్డుషో నిర్వహించారు. శ్రీకూర్మనాథ స్వామి ఆలయం నుంచి మొదలైన రోడ్‌షో కొత్తూరు సవిరిగాం, సతివాడ, నిజామాబాద్, తూలుగు, ఆమదాలపాడు, పెద వత్సవలస, పేర్లవాని పేట, మొగదాల పాడు, కొమరవాని పేట. కొర్ని, జల్లువలస సెంటర్, కుమ్మరిపేట మీదుగా గార మండల కేంద్రం వరకు సాగింది. ముగింపు సందర్భంగా ఎంపి రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్‌లు మాట్లాడారు.

రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎంపి రామ్మోహన్ నాయుడు, గొండు శంకర్

రాష్ట్రంలో రివర్స్‌పాలన ప్రారంభించి ఐదేళ్లగా రాష్ట్రాన్ని అధోగతి పాల్జేశారన్నారు. వైసిపి అరాచక పాలనకు మరెన్నో రోజులు గడువు లేదన్నారు. ముఖ్యమంత్రి జగన్ మొదలు ఆ పార్టీ నేతలు ప్రజాకోర్టులో శిక్ష అనుభవించ నున్నారన్నారు. అయిదేళ్ల పాటు ప్రజలను నిర్లక్ష్యం చేసి, రాష్ట్రాన్ని లూటి చేశారని ఆరోపించారు. వైసిపి పాలనలో అభివృద్ధి పనులను గాలికొదిలేశారని, ఇసుక, మైనింగ్, మద్యం మొదలు రూ.లక్షకోట్లకుపైగా ప్రజాధనాన్ని కొల్లగొట్టారన్నారు. భూములను కొల్లగొట్టేందుకు ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని తమకు అనుకూలంగా మార్చుకుని పెద్ద కుట్రకు తెరతీశారన్నారు. బటన్ నొక్కి నెలలు గడుస్తున్నా పేదల ఖాతాలకు పథకాల సొమ్ములను జమ చేయకుండా ఎన్నికల్లో ప్రజలను మభ్య పెట్టేందుకు ఇప్పుడు జమ చేస్తామని చెపుతున్నారన్నారు. ఎన్నికల సంఘం అడ్డుపడితే టిడిపి, కూటమి పక్షాలపై బురదజల్లేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ప్రజలు విశ్వసించబోరని వారు పేర్కొన్నారు. మద్య నిషేధం పేరుతో అధికారంలోకి వచ్చి చవకబారు మద్యంతో రూ.కోట్లు కూడగట్టుకుని ప్రజల ప్రాణాలను హరించారన్నారు. ధరలను అదుపు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందారన్నారు. టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఎపిఎం కూర్మారావు

ఓటుహక్కుపై అవగాహన

ప్రజాశక్తి- ఆమదాలవలస

ఈ నెల 13న సోమవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో నిజాయితీగా ఓటేద్దాం నిర్భయంగా జీవిద్దాం అన్న నినాదాలతో ర్యాలీ నిర్వహించినట్లు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు వివరించారు. గురువారం మండల పరిధి కలివరం, శ్రీనివాసాచార్యుల పేట, కొత్తవలస, వంజంగిపేట పంచాయతీల్లో జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఉపాధిహామీ కూలీలు, స్వయంశక్తి సంఘాల మహిళలతో ఏర్పాటు చేసిన ఓటేద్దాం ర్యాలీ అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగం ప్రకారం 18 ఏళ్ల పైబడి అర్హులై ఓటుహక్కు పొందిన ప్రతిఒక్కరూ తమ విలువైన ఓటుహక్కును సక్రమంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. వయోజనులైన వారందరికీ నైతికంగా ఓటువేసే విలువైన ఓటుహక్కు వజ్రాయుధం వంటిదన్నారు. కార్యక్రమంలో వెలుగు క్లస్టర్ కో-ఆర్డినేటర్లు చంద్రర్రావు, సుభద్ర, రమణతో పాటు మండల మహిళా సమాఖ్య సిబ్బంది, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు, గ్రామ సంఘం వివోఎలు, ఉపాధి కూలీలు, మహిళా స్వయం శక్తి సంఘ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.

అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న యాత్రికులు

రణస్థలంలో అన్నదానం

రణస్థలం: మండల కేంద్రంలో కొలువైవున్న ముత్యాలమ్మ తల్లి జాతర సందర్భంగా గురువారం మధ్యాహ్నం భారీగా అన్న సంతర్పణ ఏర్పాటు చేశారు. ఈ నెల 7న ప్రారంభమైన జాతర 9న ముగిసింది. ఈ మూడు రోజులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ అన్న సంతర్పణ కార్యక్రమం సీతంవలస, గొల్లపేట గ్రామస్థులు, జె.ఆర్.పురం పంచాయతీ ఉపాధి కూలీల ఆర్థిక సహకారంతో నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి రణస్థలం, లావేరు మండలాలకు చెందిన యాత్రికులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.